# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక


తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 18 జూన్, 2025 | సంపుటి : 04 / సంచిక : 137/ పేజీలు : 8 / వెల : రూ.5/-




అమ్మను అలా బస్టాండ్‌లో వదిలేసి వెళ్లావ్ ఏంట్రా



ప్రణాళికశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

## 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు
# రూపొందించాలి

- 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగింది
- జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ 11.89 శాతం నమోదు చేసింది
- సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలం
- గ్రామస్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్ర స్థాయిలో పోటీ తత్వం పెరుగుతుంది
- 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రణాళికశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్‌డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సీఎం సమీక్షించారు.

**అమరావతి :** ప్రణాళికశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్‌డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సీఎం సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు తెలిపారు. తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అంచనాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే దానిపై డేటా అనలిటిక్స్ చేయాలని సూచించారు. సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను

..2వ పేజీలో

# యోగాంధ్రకు సర్వం సిద్ధం..!!

## ఆర్కే బీచ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన సీఎం చంద్రబాబు!

### విశాఖ వేదికగా యోగాంధ్ర నిర్వహణతో కొత్త రికార్డు సృష్టించబోతున్నాం


అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న 'యోగాంధ్ర' కార్యక్రమంపై సీఎం చంద్రబాబు సమీక్షించారు.

- దాదాపు 3లక్షల 40వేల మందితో ఒకే ప్రాంతంలో...
- యోగా నిర్వహించిన 22 ఐటమ్స్‌లో రికార్డ్స్ బ్రేక్ చేస్తున్నాం
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధిగమించబోతున్నాం
- యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశం
- యోగాడే నిర్వహణ తర్వాత కూడా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో
- నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం
- యోగాను భావితరాలకు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం
- యోగా డేలో పాల్గొనున్న విశాఖలో ఐదు లక్షల మంది..
- రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది...
- ఈవేడుకల్లో నేవీ కూడా బాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది
- అన్ని అనుకూలిస్తే ఆర్కే బీచ్‌తో పాటు ఏయూ గ్రౌండ్ లోను యోగ నిర్వహిస్తాం..
- ఈనెల 21 అంతర్జాతీయ యోగా డేను గ్రాండ్‌గా ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం
- 20వ సాయంత్రం భువనేశ్వర్ నుంచి విశాఖకు చేరుకున్న ప్రధాని మోదీ..
- అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న 'యోగాంధ్ర' కార్యక్రమంపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా విశాఖలో పర్యటించిన సీఎం చంద్రబాబు ఆర్కే బీచ్ నుంచి రుషికొండ వరకు జరుగుతున్న యోగాంధ్ర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. విశాఖ వేదికగా యోగాంధ్ర నిర్వహణతో కొత్త రికార్డు సృష్టించబోతున్నామని చెప్పారు ఏపీ సీఎం చంద్రబాబు. దాదాపు 3లక్షల 40వేల మందితో ఒకే ప్రాంతంలో యోగా

..2వ పేజీలో



తెలంగాణ రైతులకు...

# గుడ్‌న్యూస్..!!

## రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి!

- రాష్ట్రంలో వర్షకాలం సాగుకోసం రైతన్నలకు అందించే రైతు భరోసా నిధులను విడుదల
- రైతును రాజుగా చేయడమే కాదు, వ్యవసాయాన్ని పండగ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- ఒక్కో విడతో రూ.6వేల చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది
- రాబోయే 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తాం
- రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల వేసింది
- రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయి
- ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఎప్పుడూ రాజులే..: సీఎం రేవంత్ రెడ్డి

..2వ పేజీలో

తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో వర్షకాలం సాగుకోసం రైతన్నలకు అందించే రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రైతును రాజుగా చేయడమే కాదు, వ్యవసాయాన్ని పండగ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.



## 'యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం'..

### యోగా దినోత్సవ సందేశంతో ప్రధాని లేఖ

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

**అమరావతి :** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలు యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. "ఈ ఏడాది జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సం ఘనంగా జరుపుకోనున్నాం. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించాం. గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకం. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా

..2వ పేజీలో

## అక్టోబరు 2 నుంచి 17 కార్పొరేషన్లలో...

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం..!!

### రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్ఠ పరిచేలా రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలి

- వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచే వారికి 'స్వచ్ఛత' అవార్డులు ఇవ్వనున్నాం..
- అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు 'సర్క్యులర్ ఎకానమీ'పై ఉన్నతస్థాయి సమీక్ష
- రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సీఎం ఆదేశం
- 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలి
- వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చ.. : సీఎం చంద్రబాబు

2లో



**అమరావతి :** రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్ఠ పరిచేలా రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తొలిదశలో రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయటంతో పాటు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ఈ ఏడాది అక్టోబర్ 2 కల్లా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరంతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టాలని సీఎం స్పష్టం చేశారు. 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్ల ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచే వారికి 'స్వచ్ఛత' అవార్డులు ఇవ్వనున్నట్లు సీఎం ప్రకటించారు. అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'సర్క్యులర్ ఎకానమీ'పై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సీఎం ఆదేశించారు.

# యోగాంధ్రకు సర్వం సిద్ధం..!!

**(మొదటిపేజి తరువాయి)** నిర్వహించిన 22 ఐటమ్స్‌లో రికార్డ్స్ బ్రేక్ చేస్తున్నామని.. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధిగమించబోతున్నామని తెలిపారు ముఖ్యమంత్రి. యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు సీఎం. యోగాడే నిర్వహణ తర్వాత కూడా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. హ్యూమన్ యాంగిల్‌లో చెప్తున్నా తాను ఇప్పటివరకూ చేసిన ఈవెంట్లలో ఇదే గ్రేటెస్ట్ ఈవెంట్‌గా నిలిచిపోతుందన్నారు సీఎం చంద్రబాబు. యోగాను భావితరాలకు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు సీఎం. విశాఖలో యోగాంధ్ర కోసం ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు సుమారు 26 కిలోమీటర్లు ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం. విశాఖలో ఐదు లక్షల మంది.. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటున్నారు. ఇప్పటికే 2 కోట్ల 17 లక్షల మంది యోగా డేలో పాల్గొనేందుకు ఎన్‌రోల్ చేసుకున్నారని చెప్పారు సీఎం. ఈవేడుకల్లో నేవీ కూడా బాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. అన్ని అనుకూలిస్తే ఆర్కే బీచ్ రోడ్డుతో పాటు ఏయూ గ్రౌండ్ లోను యోగ నిర్వహిస్తాం..



ప్రతికూల పరిస్థితులు ఎదురైతే ఏయూ మైదానంలో యోగా కార్యక్రమం నిర్వహించేందుకు ఆల్టర్‌నేట్ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మొత్తం 326 కంపార్ట్మెంట్లలో ప్రతి కంపార్ట్మెంట్లో 1000 మందితో యోగా డే నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. విశాఖలో పర్యటించిన సీఎం చంద్రబాబు యోగాంధ్ర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్ నుంచి రుషికొండ వరకు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నోవాటెల్ లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష చేశారు. ప్రతిఒక్కరూ ఛాలెంజ్‌గా తీసుకొని యోగాంధ్ర కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు సీఎం. ఈనెల 21 అంతర్జాతీయ యోగా డేను గ్రాండ్‌గా ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొంటున్నారు. 20వ సాయంత్రం భువనేశ్వర్ నుంచి విశాఖకు చేరుకున్న ప్రధాని మోదీ.. ఆరోజు రాత్రి తూర్పు నావికాదళం గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు. 21న ఉదయం ఆరున్నర నుంచి 7 గంటల 45 నిమిషాల వరకు ఆర్కే బీచ్ రోడ్‌లో యోగా డే వేడుకల్లో పాల్గొంటారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు.

### అక్టోబరు 2 నుంచి 17 కార్పొరేషన్లలో

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం!!

**(మొదటిపేజి తరువాయి)** 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై 'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలను పరిశీలించారు.

## కేంద్రం కీలక నిర్ణయం..

### కొత్త ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు

**దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. వేడి ప్రాంతాలలో..**



ఎయిర్ కండిషనర్లు చాలా విద్యుత్తును వినియోగిస్తాయి. వేడి ప్రాంతాలలో ప్రజలు తమ ACని 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు సెట్ చేసుకోవచ్చు. చల్లని ప్రాంతాలలో ప్రజలు తమ %ూజ%ని 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువకు సెట్ చేసుకోవచ్చు. దీనివల్ల విద్యుత్ ఆదా అవుతుంది. సాధారణంగా 23-24 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఒక వ్యక్తికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎయిర్ కండిషనింగ్ నిబంధనలను రూపొందించాలని యోచిస్తోంది. దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. అంటే %ూజ% నుండి కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్. మీరు 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతను పొందలేరు. అదేవిధంగా మీరు 28 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతను పెంచలేరు. కేంద్ర ప్రభుత్వం అలాంటి నియమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. కొన్ని దేశాలు ఇలాంటి నియమాలు: అమెరికా, స్పెయిన్, జపాన్, సింగపూర్, ఆస్ట్రేలియా మొదలైన కొన్ని దేశాలలో ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు అమలులో ఉన్నాయి. జపాన్‌లో ప్రభుత్వ భవనాలు 28 డిగ్రీల సెల్సియస్‌గా ప్రమాణీకరించారు. అమెరికాలో ఇళ్లలో ఏసీ ఉష్ణోగ్రతలను 26 డిగ్రీల సెల్సియస్‌గా సెట్ చేయాలని సిఫార్సు చేయబడింది. అయితే ఇది తప్పనిసరి కాదు. సింగపూర్, ఆస్ట్రేలియాలలో ఏసీని 24 నుండి 26 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని మార్గదర్శకం. స్పెయిన్‌లో కొంత ఆసక్తికరమైన నియమం ఉంది. ఇక్కడ వేసవిలో ఏసీ ఉష్ణోగ్రతను 27 డిగ్రీల కంటే తక్కువగా సెట్ చేయకూడదు. శీతాకాలంలో ఏసీ ఉష్ణోగ్రత 19 డిగ్రీల కంటే ఎక్కువగా ఉండకూడదు.

**ఎంత విద్యుత్తు ఆదా అవుతుంది?...**బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రకారం.. ఏసీ ఉష్ణోగ్రతను 20-24 డిగ్రీల సెల్సియస్‌కు సెట్ చేయడం వల్ల 26 శాతం విద్యుత్ ఆదా చేయవచ్చు. ఉష్ణోగ్రత పెరిగిన ప్రతి డిగ్రీకి విద్యుత్ పొదుపు 6 శాతం పెరుగుతుందని చెబుతున్నారు.

### 15 శాతం వృద్ధి లక్ష్యంగా...

## ప్రణాళికలు రూపొందించాలి

**(మొదటిపేజి తరువాయి)** సాధించగలమన్నారు. గ్రామస్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్ర స్థాయిలో పోటీ తత్వం పెరుగుతుందని చెప్పారు. 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## అమ్మను అలా బస్టాండ్‌లో వదిలేసి వెళ్లావ్ ఏంట్రా

- నువ్వేం కొడుకువిరా...



**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన అమానవీయ ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఇళ్ళు అమ్మకానికి పెట్టాడు ఓ వ్యక్తి. అందుకు అంగీకరించలేదని వృద్ధురాలైన కన్నతల్లిని బస్టాండ్‌లో వదిలి వెళ్లాడు కన్నకొడుకు. అయితే ఒంటరిగా కనిపించిన వృద్ధురాలిని చేరదీసి ఆశ్రయం కల్పించారు జిల్లా పోలీసులు.**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన అమానవీయ ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఇళ్ళు అమ్మకానికి పెట్టాడు ఓ వ్యక్తి. అందుకు అంగీకరించలేదని వృద్ధురాలైన కన్నతల్లిని బస్టాండ్‌లో వదిలి వెళ్లాడు కన్నకొడుకు. అయితే ఒంటరిగా కనిపించిన వృద్ధురాలిని చేరదీసి ఆశ్రయం కల్పించారు జిల్లా పోలీసులు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన పార్వతమ్మ, రామకృష్ణ దంపతులకు ఇద్దరు మగ సంతానం. రామకృష్ణ హోటల్ లో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ వచ్చాడు. పిల్లలు ఇద్దరు భవన నిర్మాణ పనులు నేర్చుకుని మేస్త్రీలుగా మారారు. ఇరువురికి పెళ్ళిళ్ళు సైతం చేశారు. పెద్దవాడు హైదరాబాద్‌లో, చిన్నవాడు వనపర్తిలోనే వేరువేరుగా కాపురం పెట్టుకున్నారు. ఇక వృద్ధ దంపతులు వనపర్తిలోని స్వంత నివాసంలోనే జీవనం సాగిస్తున్నారు. గడచిన కొన్ని రోజుల క్రితం పార్వతమ్మ అనారోగ్యానికి గురైంది. కాళ్ళ నొప్పుల కారణంగా నడవడానికి సైతం ఇబ్బందులు పడుతోంది. అయితే, తల్లిదండ్రుల పేరుమీద ఉన్న ఇళ్ళు కోసం ఇద్దరు కుమారులు మానవత్వాన్ని మరిచిపోయారు. నవమాసాలు మోసి కనిపెంచిన కన్నతల్లిపై కర్కశం ప్రదర్శిస్తున్నారు. తమ అవసరాల కోసం తల్లిదండ్రుల ఇల్లు అమ్మాలని ఇద్దరు అన్నదమ్ములు ప్లాన్ వేశారు. గడచిన కొన్ని నెలలుగా ఇళ్లు కొనుగోలు చేసే వారిని తీసుకువచ్చి బేరం సైతం పెడుతుండగా తల్లి పార్వతమ్మ అడ్డుపడుతూ వస్తోంది. అయితే తాజాగా 8 లక్షల రూపాయలకు ఓ వ్యక్తికి ఇళ్ళు అమ్మేందుకు సిద్ధమయ్యారు. దీనికి మరోసారి తల్లి పార్వతమ్మ అడ్డు చెప్పింది. దీంతో ఆగ్రహించిన పెద్ద కుమారుడు భాస్కర్ కన్నతల్లిపై దాడి చేశాడు. దీంతో ఆమె ఆరోగ్యం మరింత క్షీణించింది. ఇదే అదునుగా ఇంట్లో తండ్రి లేని సమయం చూసి తల్లికి వైద్యం అందిస్తామని చెప్పి ఇంటికి తాళం వేశాడు కుమారుడు భాస్కర్. తీరా ఆత్మకూరు బస్సు ఎక్కించి బస్ స్టాండ్ లో వదిలేసి వెళ్లిపోయాడు. కడుపు చించుకుని పుట్టిన కుమారుడు ఇంత ఘోరానికి పాల్పడతాడని ఆ అమాయక తల్లి ఊహించలేదు. గడిచిన రెండు రోజులుగా కుమారుడు వస్తాడేమోనని బస్టాండ్‌లోనే పిచ్చిదానిలా ఎదురుచూస్తోంది తల్లి పార్వతమ్మ. అయితే వృద్ధురాలిని గమనించిన స్థానికులు ఆమె వివరాలు ఆరా తీశారు. కుమారుడు భాస్కర్ ఫోన్ నెంబర్ తీసుకుని సమాచారం ఇచ్చారు. ఆయన నిర్లక్ష్యపు సమాధానాలు ఇచ్చాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పార్వతమ్మను పూర్తి వివరాలు తెలుసుకోగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇక విషయాన్ని భర్త రామకృష్ణకు చెప్పడంతో ఆత్మకూరుకు వచ్చి భార్యను తీసుకెళ్లాడు.

**మానవత్వం చాటుకున్న పోలీసులు...** పార్వతమ్మ దీన గాథ తెలుసుకున్న వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ స్పందించారు. ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, ఎస్ఐ నరేందర్ కు ఆదేశాలు ఇచ్చారు. పార్వతమ్మ కు సహాయం చేయాలని కోరారు. దీంతో అనారోగ్యంతో బాధపడుతున్న పార్వతమ్మను స్వంత ఖర్చులతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అందించాలని సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ నిర్ణయించారు. మరోవైపు కుమారుల అరాచకంపై వనపర్తి పోలీసులకు తండ్రి రామకృష్ణ ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు.

# తెలంగాణ రైతులకు గుడ్‌న్యూస్..!!

**రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి!...రాష్ట్రంలో వర్షకాలం సాగుకోసం రైతన్నలకు అందించే రైతు భరోసా నిధులను విడుదల**

**రైతును రాజుగా చేయడమే కాదు, వ్యవసాయాన్ని పండగ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం...ఒక్కో విడతో రూ.6వేల చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది**

**రాబోయే 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తాం...రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల వేసింది**

**రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయి...ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఎప్పుడూ రాజులే..: సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని రైతులకు వర్షకాలంలో పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులను విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలలో రైతు భరోసా ఒకటి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.12వేలు రెండు విడతలుగా అందజేస్తుంది. ఒక్కో విడతో రూ.6వేల చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ క్రమంలోనే వర్షాకాలం సాగుకు సంబంధించి రైతులకు అందించాల్సిన పెట్టబడి సాయాన్ని సోమవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆన్‌లైన్‌లో బటన్ నొక్కి రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. రాబోయే 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో 9 వేల కోట్లు



రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇవాళ తొలి విడతగా రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో తెలంగాణ ప్రభుత్వం నిధులు జమ చేసింది. రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల వేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు గాను రూ. 2349.83 కోట్ల రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. రానున్న 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను 70,11,984 మంది రైతుల అకౌంట్లలో జమ చేయనున్నట్టు తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండగా చేయడమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఎప్పుడూ రాజులేనన్నారు.


## 'యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం'..

### యోగా దినోత్సవ సందేశంతో ప్రధాని లేఖ

**(మొదటిపేజి తరువాయి)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం" అనే థీమ్‌తో ముందుకు వెళ్తున్నాం. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్ర మే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబిం బిస్తుంది. యోగా మన గొప్ప సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. ఇది శరీరం.. మనసు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయ పడుతుంది. యోగా సమగ్రమైన, ప్రశాంతమైన, సంతృప్తికరమైన జీవనశైలి వైపు మనకు మార్గనిర్దేశం చేస్తుంది. శారీరకంగా, మానసికంగా సాధికారత పొందిన పౌరులు దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన, ప్రభావవంతమైన పాత్ర పోషిస్తారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో యోగా ఒక శక్తివంతమైన సాధనం. యోగా ద్వారా మనం స్వావలంబన, అభివృద్ధి చెందిన భారతదేశం అనే మన జాతీయ సంకల్పాన్ని మరింత బలంగా, వేగంగా సాధించగలుగుతాం. దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వీలైనంత ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలి" అని ప్రధాని లేఖలో పేర్కొన్నారు.

## కేంద్రమంత్రిని సన్మానించిన నియోజకవర్గ ఇంచార్జీ బి. లక్ష్మన్న

**మంత్రాలయం జూన్ 17 సూర్య న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గం లో మంత్రాలయం టౌన్ పద్మనాభ తీర్థ గెస్ట్ హౌస్ నందు కేంద్రమంత్రి ప్రహల్లాద జోషి ని కలిసిన రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ నియోజక వర్గం ఇన్చార్జ్ బి లక్ష్మన్న కేంద్రమంత్రి ప్రహల్లాద జోషి ని కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. తదనంతరం వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని ప్రస్తుతం



వాల్మీకుల(ఎస్టీ) బిల్లు కేంద్రంలో బిల్ పెండింగులో ఉందని కేంద్ర మంత్రి కి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వాల్మీకుల స్థితిగతుల గురించి లక్ష్మన్న కేంద్రమంత్రి ప్రహల్లాద జోషి కి వివరిస్తూ మేము గత 40 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని రాష్ట్ర అసెంబ్లీలో వాల్మీకుల ఎస్టీ బిల్ పాసై కేంద్రానికి వెళ్లిందని, కేంద్రంలో పెండింగ్లో ఉందని లక్ష్మన్న తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి ప్రహ్లోద జోషి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఆ బిల్లును ఫాలోఅప్ చేస్తానని మాట ఇచ్చారు. ఒకసారి హుబ్లీకి వచ్చి కలవాలని కేంద్ర మంత్రి ప్రహ్లోద జోషి లక్ష్మన్నకు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు జగ్గాపురం చిన్న ఈరన్న , బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , బిజెపి మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన ఈఓని కలిసిన పామిడి తెదేపా నాయకులు

**పామిడి జూన్ 17 సూర్య న్యూస్ :** పట్టణంలో పంచాయతీ ఈవోగా బాధ్యతలు తీసుకున్నటువంటి అశ్వర్థం్ నాయుడు ని మంగళవారం పామిడి పట్టణానికి చెందిన టీడీపీ ముఖ్య నాయకులు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ పామిడి పట్టణాన్ని అభివృద్ధి పదం లో నడపడానికి కృషి చేయాలని మా సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని అందరు కలిసి కట్టుగా పామిడి పట్టణాన్ని



అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బొమ్మ మోహన్, కరూరు శివ శంకర్, నల్లబోతుల శీనా, తేల్ బాషా, కొట్టం మాలిక్ బాషా,శివ అభిరామ్, 3వ వార్డు పురుషోత్తం,రఘు నాథ్ రెడ్డి, అశ్వర్థం, తిమ్మప్ప, రమణ, ఓబుళకృష్ణ, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ జిల్లా ఎస్సీ విభాగం కమిటీ కార్యదర్శి గా ఇడుపులపాయ పంచాయతీకి చెందిన

## పెద్దింటి వెంకటయ్య నియామకం

**వేంపల్లె జూన్ 17సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆయా విభాగాలకు వేసిన కమిటీ లలో ఇడుపులపాయ పంచాయతీ వాసికి చోటు దక్కింది. కడపజిల్లా వైసీపీ ఎస్సీ విభాగం కమిటీ కార్యదర్శి గా ఇడుపులపాయ పంచాయతీ లోని మారుతి నగర్ కు చెందిన పెద్దింటి వెంకటయ్య ఎన్నికయ్యారు. ఆయనకు ఇడుపులపాయ, మారుతి నగర్, వేంపల్లి మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన నియామం పట్ల వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి , ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి కి



, వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి కి , మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి కి, మరియు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎల్లెల్సీ 53 వ డిస్ట్రిబ్యూటరీ వద్ద మరమ్మతు పనులు ప్రారంభం


**హొళగుంద జూన్ 17 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్, ఎల్ ఎల్ సి డి సి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ సహకారంతో ఎల్ ఎల్ సి టి సి ప్రెసిడెంట్ ఉస్మాన్ మండల పరిధిలోని 53 వ డిస్ట్రిబ్యూటరీ వద్ద మరమ్మతు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు అబ్దుల్ సుభాన్, మోయిన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి



ఉందని అన్నారు. డిస్ట్రిబ్యూటరీ వద్ద మరమ్మతులు చేయడం ద్వారా రైతులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు. డిస్ట్రిబ్యూటరీ వద్ద రోడ్డుకు గ్రావెల్ తరలించి చదును చేయడం ద్వారా రైతులు తమ పంట పొలాలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అబ్దుల్ సుబాన్, డిస్ట్రిబ్యూటరీ మెంబర్ ముల్లా అలీ, సి బి ఎన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్,రైతులు అబ్దుల్ బారి,ఇజాజ్, వారిస్, తదితర రైతులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాలలో సీట్ల సంఖ్యను పెంచాలి

**హొళగుంద జూన్ 17 సూర్య న్యూస్ :** మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో సీట్ల సంఖ్యను పెంచాలంటూ మండల కేంద్రంలోని దళిత సంఘం నాయకుడు దుర్గాప్రసాద్ జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థినులకు విద్యాభివృద్ధి కోసం కేజీబీవీ పాఠశాలలో ఎంతో దోహదపడతాయని అయితే పరిమితికి మించి అడ్మిషన్లు రావడంతో కొంత



మంది విద్యార్థులు విద్యకు దూరం కావాల్సి వస్తుందని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో సీట్ల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా మైదానంలో గత ప్రధానోపాధ్యాయుడు మైదానంలో ఎక్కడపడితే అక్కడ ఆటల కోర్టులను ఏర్పాటు చేయటంతో క్రీడా మైదానం చిన్నదిగా మారుతోందని కావున ప్రస్తుతం ఆ క్రీడా కోర్టులను తొలగించి పాఠశాల మైదాన స్థలాన్ని కాపాడాలని కూడా వివరించారు. ఇందుకు స్పందించిన డీఈవో శామ్యూల్ పాల్ సమస్యను స్థానికంగా వచ్చి తనిఖీ గావించి ,పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# అవినీతి జూనియర్ అసిస్టెంట్..?

## నా ఆదాయం రోజుకి 10,000..నకల్లో ఈసీ లో వసూలు పర్వం..!

**చిలమత్తూరు జూన్ 17 సూర్య న్యూస్ :** అవినీతి ఆరోపణలతో ఎదుర్కొంటున్న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులను నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఓ మేడం అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని ప్రజల విమర్శిస్తున్నారు ఆ జూనియర్ అసిస్టెంట్ ఆడింది ఆట పాడింది పాటగా జరుగుతుందని మండల ప్రజలు అరోపిస్తున్నారు.ప్రతి పనికి ఒక రేట్ ఫిక్స్ చేసి అవినీతికి పాల్పడుతుంది విమర్శలు ఉన్నాయి.ప్రభుత్వం సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద బోర్డు ధరించాలి ఈసీ నక్కలకు ఆర్చైచ్ వాల్యూషన్ లకు బోర్డును ఏర్పాటు చేయాలి అయితే అవన్నీ తుంగలోకి తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.. జూనియర్ అసిస్టెంట్ కి పైసలు ఇస్తేనే ఒక పని పైసలు ఇవ్వకపోతే ఒక పని చేస్తుందని విమర్శలు ఉన్నాయి ప్రతిరోజు ఆమె జోబుకి 10,000 చెల్లించాలి కార్యాలయానికి రిజిస్ట్రేషన్లకు నకలకు వెళ్లిన లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ప్రతి పనికి 200 నుంచి 500 అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటుందని వాపోతున్నారు.సబ్ రిజిస్టర్ చూసి చూడనట్టుగా దారుస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి దీనిపై ఉన్నత అధికారులు నిఘావంచి జూనియర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి...
# న్యాయం జరుగుతుంది

### సామాజిక సమతుల్యం ప్రకారం అన్ని వర్గాలకు న్యాయం
### కర్నూలు లో ముఖ్య నేతలతో సమావేశం
### కర్నూలు పరిశీలకులు (అబ్జర్వర్) మీనాక్షి నాయుడు

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 17 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి న్యాయం కచ్చితంగా జరుగుతుందని కర్నూల్ ఎన్నికల పరిశీలకుడు (అబ్జర్వర్) ఏరూరు మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. మంగళవారం కర్నూల్ నగరంలో కర్నూల్ నియోజకవర్గం మంత్రి టీజీ భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల విధివిధానాలు అబ్జర్వర్ మీనాక్షి నాయుడు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కోసం పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు ముఖ్యమైన పదవులు ఇచ్చేందుకు అధిష్టానం దృష్టికి తీ స ం కె ళ ్ త న ్ న ట ్ ల తెలిపారు.అనుబంధ సంస్థలను కమిటీలను ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. కర్నూల్ 33 వార్డులకు ఇన్చార్జిలను ఈ సందర్భంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రేపు అనుబంధ సంస్థల కమిటీలను కూడా అందరితో కలిసి ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి మహిళలకు ప్రభుత్వం చేపట్టే సంక్షేమం అభివృద్ధి పొందే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో కర్నూలు ఎన్నికల అబ్జర్వర్ మీనాక్షి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా ఎంచుకొని రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్నాడని కొనియాడారు. చంద్రబాబు పాలనలో అన్ని కులాల మతాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్రప్రదేశ్గా మార్చడం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. కర్నూల్ నియోజకవర్గం రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అభివృద్ధి చెందడంతో పాటు, పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయ డంక మోగించడం ఖాయమని ఇందుకు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ అబ్జర్వర్ మీనాక్షి నాయుడుతో పాటు రెగ్యులర్ అబ్జర్వర్ శ్రీనివాస్ మూర్తి, ఎలక్షన్ అబ్జర్వర్ పురుషోత్తం రెడ్డి, తో పాటు టిడిపి సీనియర్ నాయకులు ఏరూరు మిరపకాయల చంద్ర, నాయకులు బంటనహల్ సురేష్, బెల్దోన కోనంకి సతీష్, తో పాటు కర్నూలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## వైఎస్ఆర్ టీయూసి ప్రధాన కార్యదర్శిగా చల్లా బాలాజీ

**వేంపల్లె జూన్ 17సూర్య న్యూస్ :** వైఎస్ఆర్ టీయూసి విభాగం ప్రధాన కార్యదర్శిగా చల్లా బాలాజీ నియామకం అయ్యారు. ఇటీవల వైకాపా అధిష్టానం జిల్లా ఆయా కమిటీల విభాగాలను ప్రకటించింది. ఈ నైపధ్యంలో పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శిగా చల్లా బాలాజీ ని నియామకం చేసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారం నడుచుకుంటూ, పార్టీ పటిష్టతతో పాటు కార్యకర్తలకు ప్రయోజనం కలిగించే విధంగా పని చేస్తానని, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జడ్పీటీసీ మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు కు కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థి దశ నుంచే యోగాను
# అలవాటు చేసుకోవాలి


### యోగ గురూజీ గాడిపర్తి సీతారామ్

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 17సూర్య న్యూస్ :** తోట రావులపాడు గ్రామం యం.పి.పి. పాఠశాల లో యోగాంధ్ర కార్యక్రమం.యోగాంధ్ర మాసం సందర్భంగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాల లో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 అందరూ యోగ చేసేందుకు వీలుగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాల లో భాగంగా యన్టీఆర్ జిల్ల చందర్ల పాడు మండలం తోటరావుల పాడు గ్రామం లో మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లి నరసిం హారావు ఆధ్వర్యం లో యోగ శిక్షణ తరగతులు నిర్వహించిన యోగ గురూజీ గాడిపర్తి సీతారామారావు.ఈ సందర్భంగా యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు మాట్లాడుతూ విధ్యార్థి దశ నుంచే యోగా ను అలవాటు చేసుకోవాలి. విధ్యార్థులకు యెగా ఎంతో ఉప యోగపడుతుందని అన్నారు. ప్రతిరోజు అందరూ యోగా చేయాలని అన్నారు.వ్యాయామలు ,ఆసనాలు, ప్రాణాయామం ,ధ్యానం నేర్పించడం జరిగింది. 90 మంది విద్యార్థులు వరకు ఈ యోగ శిక్షణ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులుకొల్లినరసింహారావు,ఉపాధ్యాయులు సురేష్ ,జగదీష్ ,పాఠశాల విధ్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వేమగిరి అబ్బులకు పెందుర్తి సేవా సమితి తరపున ఆర్థిక సహాయం

**రాజానగరం జూన్ 17 సూర్య న్యూస్:** మండలంలోని దివాన్ చెరువు గ్రామానికి చెందిన వేమగిరి అబ్బులు అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారన్న వార్త తెలుసుకున్న పెందుర్తి సేవా సమితి స్పందించింది.సమితి వ్యవస్థాపకుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ ఆధ్వర్యంలో రూ.10,000 ఆర్థిక సహాయం బాధితునికి అందజేశారు.ఈ సందర్భంగా అభిరామ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మనవంతుగా నిలబడటం మా ప్రధాన ఉద్దేశం. అలాగే నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం కూడా మా సేవలు అందిస్తాంఅని తెలిపారు. వేమగిరి అబ్బుల కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు నాయుడుకు, లోకేష్‌కు కృతజ్ఞతలు

### కర్నూల్ పరిశీలకులు(అబ్జర్వర్) మీనాక్షి నాయుడు

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 17 సూర్య న్యూస్ :** కర్నూల్ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా (అబ్జర్వర్ గా) తనను నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు, ప్రత్యేక కృతజ్ఞతలను తెలియ జేస్తున్నట్లు కర్నూల్ అబ్జర్వర్ ఏరూరు మీనాక్షి నాయుడు తెలియ జేశారు. మంగళవారం విలేకరుల తో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడినట్లు తెలియజేశారు. పార్టీలో అనేక పార్టీ పదవులను కూడా చేపట్టినట్లు తెలియజేశారు. దీంతో పార్టీ అధిష్టానం తనను గుర్తించి తనను కర్నూలు నియోజకవర్గం అబ్జర్వర్గా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కర్నూలు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, కార్యకర్తలకు సమన్వయం జరిగే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాడని పేర్కొన్నారు. తల్లికి వందనం ఇంట్లో ఏడు మంది పిల్లలు ఉంటే ఏడు మంది కి ఇచ్చిన ఘనత రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రికే ఉంది అంటే ఒక చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఆ ఘనత దక్కిందన్నారు. ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల ఆశాజ్యోతి చంద్రబాబు నాయుడు అని ముమ్ముందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి శ్రీకారం చుడతారన్నారు.






# ఘనంగా గంగమ్మ పెద్దమ్మ దేవర

**పామిడి జూన్ 17 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి గంగమ్మ పెద్దమ్మ జాతరలో ప్రత్యేక పూజలలో రజక వృత్తిదారుల ఆధ్వర్యంలో సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య రజక వృత్తిదారుల సమాఖ్య సి రాజేష్ ట్రైలర్ శ్రీరా ములు మంగళవారం పామిడి రజకులు గంగమ్మ కి పూజలు అందిస్తూ గంగమ్మ జాతర చేస్తూ పెద్దమ్మ గంగమ్మకు పాటలు పడుతూ పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి ఈ జాతర చేసుకుంటామని పేర్కొన్నారు. రజక సోదరి సోదరులుఅంగరంగవైభోగంగాజరుగుతామన్నారు ఎందుకంటే మాతోపాటు అందరూ అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో వానలు బాగా కురవాలని, కరువు పారదోలాలని నుంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని రజక సోదరి సోదరులు గంగమ్మని పెద్దమని ఈ రకంగా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు అభివృదే ధ్యేయంగా గంగమ్మ పెద్దమ్మ పూజలు చేయడానికి దోబీ ఘాట్ కమ్యూనిటీ హాల్ నుంచి పామిడి మెయిన్ బజార్ మీదుగా పామిడి బొడ్రాయి పెద్దమ్మ గుడిలోని గంగమ్మ ను పామిడి పెన్నా నదిలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప పామిడి రజక వృత్తిదారుల సమాఖ్య అధ్యక్షులు సి సుంకన్న,పామిడి రజక వృత్తిదారుల సమాఖ్య ఉపాధ్యక్ష కార్యదర్శి అనిల్ కుమార్,కొత్త రాయుడు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.






# హస్తం పార్టీలో గురిగింజ.!


### కోవర్టు రాజకీయాల్లో పెద్దన్న...నాడు గులాబీ తో దోస్తీ.! నేడు ఫైర్ బ్రాండ్ తో పయనం..!
### స్థానిక ఎన్నికల వేళ కుతంత్రాలకు మరోసారి తెర..!...చోట పదవితోనే అనేక దందాలు, సెటిల్మెంట్లు
### పెత్తనం కోసమే ప్రచార ఆర్భాటాలు...కాంగ్రెస్ లో వెలుగు చూస్తున్న చిల్లర నాయకుని వేషాలు..!

**మణుగూరు జూన్ 17 సూర్య న్యూస్: :** గతంలో కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో కాపాడానని గొప్పలు చెప్పుకుంటూ.. నాటి గులాబీ పెద్దలతో తెరచాటు ఒప్పందాలు కుదుర్చుకుని రాజకీయ పబ్బాన్ని ఓ నేత గడుపుతున్నారు. చివరకు కోవర్టు రాజకీయాలతో సొంత కార్యకర్తలకే పట్టుబడి పార్టీ నుండి సస్పెండ్ అయ్యి, జిల్లా నాయకుల చీదరానికి గురైన ఆయన నిన్న మొన్నటి వరకు ఇంటికే పరిమితమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర వ్యాప్తంగా సంస్థాగత పదవులను పార్టీ కోసం కష్టపడిన నాయకులకు నామినేటెడ్ పదవులను భర్తీ చేసేందుకు సిద్ధమవుతున్న వేళా మరోసారి నేనే నియోజకవర్గంలో అందరిని కలుపుకొని పోయే సేవా స్వభావం గల బడా నాయకుని అంటూ.. హస్తం పార్టీలో చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆయన వెన్నంటే వుండే ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలే బాహాటంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఒకరిద్దరూ కార్యకర్తలను వెనకాల తిప్పుకుంటూ.. మాజీ కేంద్రమంత్రి అనుచరుడనని నియోజకవర్గంలో ఆ చోటా నాయకుడు చెలరేగిపోతున్నారు.

**ఆర్థిక ప్రయోజనాలే ధ్యేయంగా వేషాలు:..** హస్తం పార్టీలో ఎటువంటి గుర్తింపు లేక పోవడంతో ప్రస్తుతం ఆయన చేసే సెటిల్మెంట్లు, దందాలు కుంటుపడ్డాయి. ఆర్థిక ప్రయోజనాలే ధ్యేయంగా గోడమీద పిల్లిలా రోజుకో వేషం, పూటకో మోసం చేసే ఆ నాయకుని నయా రాజకీయాలకు సీనియర్ నాయకులు ముక్కున వేలేసుకుంటున్నారు. గత ఎన్నికల సమయంలో పార్టీ పేరు చెప్పుకొని ఈ వివిధ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్ల వద్ద భారీగా సొమ్మును దండుకున్న ఆయన ఏనాడు పది రూపాయలు పార్టీ కోసం ఖర్చు చేయలేదనే అపవాదులు మూట కట్టుకున్నారు. దందాలు సెటిల్మెంట్లతో పార్టీ పరువును కూడా రచ్చకెక్కించడంతో తొందరగా మేల్కొన్న జిల్లా నాయకత్వం ఆయనను పార్టీ పదవుల నుండి తొలగించి వేరొకరికి బాధ్యతలు అప్పగించింది. అతగాడి కోవర్టు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కూడా బిఆర్ఎస్ పార్టీకి వశమైందని ఆరోపణలు వెల్లువెత్తాయి. నాటి ఎమ్మెల్యే తో దోస్తీ కట్టిన ఆయన పార్టీ కార్యక్రమాలను విస్మరించి కార్యకర్తలను పట్టించుకోకుండా ఆర్థిక ప్రయోజనాల మార్గాలు ఎంచుకునేవారినే ఆరోపణలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.




**స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళా కుతంత్రాలు:–** గత పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ భాద్యతలు చేపట్టిన ఆ చోట నాయకుని ఆర్థిక లావాదేవీల్లో ప్రాధాన్యత దక్కలేదు. వచ్చే నెలలో స్థానిక ఎన్నికలు జరుగుతాయని జోరుగా ప్రచారం జరుగుతుండడంతో ఇప్పటి నుండే ఆర్థికంగా ప్రయోజనాలు పొందేందుకు ఫైర్ బ్రాండ్ పేరుతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు పలువురు గుసాగుస లాడుతున్నారు. చారణా సేవా కార్యక్రమాలు చేసి బారణా ప్రచార ఆర్భాటాలు చేస్తున్నట్లు వెన్నంటే ఉండే నాయకులే విమర్శలు గుప్పిస్తున్నారు. ఆయన ఏర్పాటు చేసుకున్న కార్యాలయంలో సెటిల్మెంట్లు, దందాలతో నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్నచందంగా ఉండాలని నయా రాజకీయాల కుతంత్రాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఓ మహిళ ను తన కార్యాలయానికి పిలిపించి ఇష్టం వచ్చినట్లు దుర్భసలాడుతూ.. తన అనుచరుల చేత బెదిరింపులకు పాల్పడి దౌర్జన్యం చేయడంతో ఆ మహిళ కన్నీరుమున్నీరుగా విలపిస్తూ స్థానిక ఠాణా మెట్లు ఎక్కి న్యాయం చేయాలని కోరడంతో స్పందించిన స్థానిక పోలీసు యంత్రాంగం ఆచోట నాయకునిపై కేసు నమోదు చేసిన ఘటన కూడా నెలకొంది. ఆ మాజీ కేంద్ర మంత్రి పేరు చెప్పుకొని మరోసారి పినపాక నియోజకవర్గ రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు పావులు కదుపుతున్నారని ఆ పార్టీలోని సీనియర్ నాయకులే ఈయన వ్యహారశైలిపై మండిపడుతున్నారు. ఆ ఫైర్ బ్రాండ్ కూడా పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే కార్యకర్తలకు గుర్తింపు నివ్వాలని సీనియర్లు హితవు పలుకుతున్నారు. కోవర్టు రాజకీయాలతో ముందుండే నాయకులకు పార్టీ పదవులు కానీ నామినేటెడ్ పదవులు కానీ కేటాయిస్తే నియోజకవర్గంలో పార్టీ పటిష్ఠ మసకబారి పుట్టిమునగడం ఖాయమని సీనియర్ నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు.



# జేఎన్టీయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

**కొత్త అగ్రిమెంట్ మీద సంతకం చేస్తే మా మెడ మీద కత్తి పెట్టినట్లే**

**పులివెందుల టౌన్ జూన్ 17సూర్య న్యూస్ :** గతంలో ఉన్న పాత అగ్రిమెంట్ నే కొనసాగించాలని పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో కాంట్రాక్ట్



అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కాలేజీ ఎదుట వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకులు మాట్లాడుతూ కొత్త అగ్రిమెంట్ మీద సంతకం చేస్తే మా మెడ మీద కత్తి పెట్టే అవుతుందని అందువల్ల కొత్త అగ్రిమెంట్ ఒప్పుకోవడం లేదని నిర్ణయించుకున్నామని వారన్నారు. అగ్రిమెంట్ ఒప్పుకోవడం వల్ల వారం పది రోజులు కానీ నెల రోజుల్లో మమ్మల్ని తొలగించే అవకాశం ఉందన్నారు. యూనివర్సిటీలో పనిచేసే కాంటాక్ట్ అధ్యాపకులకు అగ్రిమెంట్లు ఇచ్చేవారు15 సంవత్సరాల నుంచి యూనివర్సిటీ పరిధిలో పని చేస్తున్నాము జీతాలు కూడా ఇస్తున్నారు. ఈ ఏడాది జూన్ మూడవ తేదీన పాత అగ్రిమెంట్లపై సంతకాలు చేశాం. వారం రోజుల క్రితం యూనివర్సిటీ నుంచి కొత్త అగ్రిమెంట్లు వచ్చాయి సంతకాలు పెట్టాలని కొత్త అగ్రిమెంట్లు వచ్చిందని ప్రిన్సిపల్ మాకు తెలియజేశారు. కానీ పాత అగ్రిమెంట్కు కొత్త అగ్రిమెంట్కు చాలా వ్యతిరేకంగా ఉన్నాయని శాంక్షన్ పోస్టు కింద మేము పనిచేస్తున్నాం. ఇప్పుడు ఇచ్చిన అగ్రిమెంట్లో మాకు శాంక్షన్ అయినా పోస్టులకు సంబంధం లేదని ఇస్తున్నారు. గత ప్రభుత్వాలు రిక్రూట్మెంట్లు నోటిఫికేషన్ ఇచ్చేవారు. యూనివర్సిటీలో పని చేసే వారికి వెయిటేజ్ సర్వీస్ సర్టిఫికెట్లు ఇచ్చేవారు. మా సమస్యలు చెప్పుకునేందుకు రాజకీయ నాయకులు దగ్గరికి వెళ్లిన కోర్టును ఆశ్రయించిన విధుల నుంచి తొలగిస్తామని కొత్త అగ్రిమెంట్ లో పేర్కొన్నట్లు వారు తెలిపారు. అందువల్ల పాత అగ్రిమెంట్ నే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# రైతులకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**కోనసీమ/రావులపాలెం జూన్ 18 సూర్య న్యూస్:** వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తే రైతులకు మేలు చేకూరుతుందని, వ్యవసాయ రంగంలో గేమ్ చేంజర్ గా డ్రోన్ల వాడకం





మారనుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం గర్ల్స్ హై స్కూల్ గ్రౌండ్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులైన అన్నదాతలకు పవర్ టిల్లర్లు, డ్రోన్లు ఎమ్మెల్యే అందజేశారు. మొత్తం 59 మంది లబ్ధిదారుల్లో 52 మందికి రూ.1.16 కోట్ల (1,16,19,860 రూపాయలు) విలువైన పవర్ టిల్లర్లను అందజేశారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ. 50,47,340 కాగా మిగిలినది రైతుల భాగస్వామ్యంగా ఉన్నదని వ్యవసాయ అధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఏడుగురు రైతులకు రూ.68.60 లక్షల విలువైన డ్రోన్లను అందజేశారు. ఇందులో రూ.54.88లక్షలు ప్రభుత్వ సబ్సిడీ కాగా,రూ.13.72 లక్షలు రైతుల భాగస్వామ్యంగా ఉందని వ్యవసాయ అధికారులు తెలిపారు. పంపిణీ అనంతరం శాసనసభ్యులు సత్యానందరావు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో నానాటికీ పెరుగుతున్న పెట్టుబడులను నియంత్రించి అధిక దిగుబడులను సాధించేందుకు వ్యవసాయ యాంత్రీకరణ ఎంతగానో దోహదం చేస్తోందన్నారు. సాగు విధానంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలని సూచించారు. అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరు సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామారావు, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కేత శీను, కుడుపూడి శ్రీనివాస్, అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత వాడలో సీసీ రోడ్డు నీటి పైపులు వేయాలి

**ఎంసిపిఐ (యు) జిల్లా కన్వీనర్ పి లాజరస్**

**ఆత్మకూరు జూన్ 17 సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఇంద్రానగర్ దళిత వాడలో మంగళవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ( ఐక్య)ఎం సి పి ఐ (యు) నాయకులు పర్యటించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కన్వీనర్ పాతకోట లాజరస్ మాట్లాడుతూ



ఆత్మకూరు పట్టణంలోని ఇంద్రానగర్ దళితులు నివసించే కాలనీ ఏర్పడి సుమారు 50 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ దళితులు నివసించే హోసన్నా మందిర్ బ్యాక్ సైడ్ 100 కుటుంబాలకు చిన్నపాటి వర్షం పడినప్పటికీ నడవలేని పరిస్థితిలో బురదమయం అయ్యి మురికి నీటి ద్వారా దోమలు కంపచెట్లలో పాములు విషపు పురుగుల మయములో నివాసం ఉంటున్నారని వీధి నీటి కుళాయిలు లేవని ఎం సిపిఐ జిల్లా కన్వీనర్ పి లాజరస్ ఆవేదన వ్యక్తం చేశారు దళితవాడలో సీసీ రోడ్లు మంచినీటి పైప్ లైన్ వేయని ప్రభుత్వ అధికారులపై పై అధికారులు చర్యలు తీసుకొని వెంటనే సిసి రోడ్లు మంచి నీటి పైప్ లైన్ కుళాయిలు వేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల ప్రభుత్వ కార్యాలయం ముందు వామపక్ష పార్టీలను దళిత ప్రజాసంఘాలను ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ యు నందికొట్కూర్ డివిజన్ కార్యదర్శి పి మద్రి స్వామి, శ్రీశైలం నియోజకవర్గం నాయకురాలు రైట్ రాజ్ అరుణ, దళితవాడ నివాసులు ఆర్ వెంకటేశ్వర్లు, ఆర్ ప్రసన్నకుమారి, మురహరి, సుశీలమ్మ, ఎన్ రవణమ్మ, ఆర్ ప్రసన్న, మార్తమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్త దాతలు దినోత్సవ వేడుకలో భాగంగా....

# రక్తదాతలకు చిరు జ్ఞాపకం రజినీ ట్రస్ట్







**ధర్మవరం జూన్ 17 సూర్య న్యూస్:** పట్టణానికి చెందిన కన్నా వెంకటేష్, మాట్లాడుతూ రజనీ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణ ప్రజల సహకారంతో ముఖ్య అతిథులు ధర్మవరం గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ వైష్ణవి, రిటైర్మెంట్ డాక్టర్ నరసింహులు, రిటైర్మెంట్ ఆర్మీ జవాన్ శ్రీధర్, రిటైర్మెంట్ ఆర్మీ జవాను పెద్దిరెడ్డి, రిటైర్మెంట్ ఆర్మీ జవాన్ రామిరెడ్డి, ధర్మవరం హ్యూమన్ రైట్స్ సుమలత టీం సభ్యులు, బీరే కేశవ, ధర్మవరం 16వ వార్డు కౌన్సిలర్ కేత లోకేష్, తాడపత్రి సేవ బ్లడ్ బ్యాంకు సిబ్బంది సమక్షంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో దాదాపు 50 మంది రక్తదానం చేసి విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు అలాగే రక్తదాతలకు దాతలు ముఖ్య అతిథుల చేతుల మీదుగా చిరు



జ్ఞాపకం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు కేతా లోకేష్, కన్నా వెంకటేష్, జయప్రకాష్, ఉదయ్ కుమార్,




నాగరాజు, శివకుమార్, జయశంకర, శంకర, చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి, మహేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా...

# పంచాయతీలలో తనిఖీలు

**కొడవలూరు జూన్ 17 సూర్య న్యూస్:** ఇటీవల జరిగిన రెండు పంచాయతీలలో అవినీతిపై ఎన్నో ఆరోపణలు జరిగినవి. వాటిపై స్థానిక నాయకులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయగా



మంగళవారం కావలి డి ఎల్ పి ఓ వెంకటరమణ లోకాయుక్త కోర్టు ఆదేశాల మేరకు రేగడిచెలిక, పాత వంగల్లు పంచాయతీలపై సంబంధిత అధికారులతో రికార్డులు పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అధికారులు, సర్పంచులతో కలిసి పూర్తి నివేదిక సమస్యలపై పరిష్కారం చేయలే తప్ప అవినీతికి పాల్పడకూడదని దీనిపై పూర్తి నివేదికను జిల్లా అధికారులకు తెలియపరచి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే అవినీతికి పాల్పడిన అధికారులను, సర్పంచ్లను వారి చేస్తున్న పనులపై ఎలాంటి సమగ్రహ విచారణ చేయకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఇన్చార్ ఈ ఓ పి ఆర్ డి మురళిని వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం లేదని తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో వివరణ కోరగా రెండు పంచాయతీలలో కావలి డి ఎల్ పి ఓ తనిఖీలు చేయడంపై వివరణ అడగడం పై స్థానిక ఎంపీడీవో సుబ్బారావు మాట్లాడుతూ సంబంధిత ఈవోపీఆర్డి తనిఖీలు చేయడం జరిగింది. నివేదిక అందించడంతో పై అధికారులకు తెలియజేసి చర్య తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

# ఆరోగ్యాసాధనకు యోగాంధ్ర దోహదం



**రాయదుర్గం జూన్ 17 సూర్య న్యూస్:** ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగాఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది. ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో మన భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటున్నారు.రికార్డు స్థాయిలో నిర్వహించే ఈ వేడుకను విజయవంతం చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాను.యోగా వ్యాయామం మాత్రమే కాదు మన జీవన విధానం అని చాటిచెప్పండి.

# అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**గోరంట్ల జూన్ 17 సూర్య న్యూస్:** పట్టణం లోని రాజీవ్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా




అంగన్వాడి కేంద్రం లో 3 సంవత్స రాలు పూర్వ ప్రాథమిక విద్య పూర్తీ చేసుకున్న 8 మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చేసి అంగన్వాడి లో ఇచ్చే పూర్వ ప్రాథమిక విద్య సర్టిఫికేట్ అందజేశారు.తరువాత పిల్లలను రాజీవ్ కాలనీ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లల పేర్లను నమోదు చేయించారు.ఈ సందర్భంగా సిడిపిఓ శాంత లక్ష్మి తల్లులతో మాట్లాడుతూ పిల్లలకు 6 సంవత్సరాలు పూర్తీ అయ్యే వరకు అంగన్వాడీ కేంద్రాల్లోనే విద్యనందించాలని ,ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను బాగా అభివృద్ధి చేస్తోందని ,ఇప్పుడు అంగన్వాడి కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, అంగన్వాడి టీచర్లు మనోహరమ్మ , లక్ష్మీ ,తల్లులు పాల్గొన్నారు.

# ఎవరు అధైర్య పడవద్దు మీకు అండగా నేనుంటా

**ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్**

**పులివెందుల టౌన్ జూన్ 17సూర్య న్యూస్ :** ఎవరు అధైర్యపడవద్దు మీకు అండగా నేను ఉంటానని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అభయమిచ్చారు. మంగళవారం పులివెందుల



లోని తన నివాసంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రజల వినతులను స్వీకరించిన అనంతరం ప్రతి ఒక్కరి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. మీ సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రజలు తమ సమస్యలను ఎంపీ ఎదుట విన్నవించుకున్నారు. మీ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేముల మండల వైకాపా కన్వీనర్ నాగెళ్ళ సాంబశివారెడ్డి, వేముల జెడ్పిటిసి సభ్యుడు బయ్యపు రెడ్డి, లింగాల మండలం కన్వీనర్ బాబు, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్టీ లేని బతుకులు కార్మికులవి...!


**చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు...పొట్ట కూటి కోసం వచ్చిన కూలీలకు వెట్టి చాకిరేనా**

**జరగరానిది జరిగితే కుటుంబ సభ్యులకు కడుపుకోతేనా...?...గతంలో ఐటీసీ కార్మికుడు మృతి చెందినా స్పందించరా...!?**

**సేఫ్టీ లేని పనులకు స్వస్తి పలకాలి... కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**బూర్గంపాడు జూన్ 17 సూర్య న్యూస్ :** కార్మికులు, కూలీలంటేనే వారిని బానిసలుగా చూడటం..వారి పట్ల చిన్నచూపుతో వ్యవహరించడమనేది మన పూర్వికుల నుంచే వస్తోందనడంలో సందేహంలేదు. కానీ నేడు ఆధునిక యుగంలో కాంట్రాక్టర్లు, ఏ ఇతర కంపెనీ లైనా సరే ఇప్పటికి అదే భావంతో నడుచుకోవడం జీర్ణించుకోలేని విషయమని చెప్పవచ్చు. వారి పట్ల ఎంతటి చులకన భావమేమో మరీ... వారి ప్రాణాలంటేనే లెక్క లేదు... వారు అభద్రత భావంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటూ పొట్ట కూటి కోసం కుటుంబ సభ్యులకు కడుపు కోత మిగుల్చుతున్నారు. ఇదంతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక, తదితర నూతన విద్యుత్తు లైను నిర్మాణ పనులలో కాంట్రాక్ట్ కార్మికుల చేత వెట్టి చాకిరి చేపిస్తూ ఎటువంటి రక్షణ పరికరాలు లేకుండా పనిచేస్తుంటే సంబంధిత అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారని ప్రజలు మండి పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ఎలక్ట్రికల్ వర్క్స్ లో బయట పడుతోన్న లోపాలు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయి. అంతెందుకు ఇటీవల సేఫ్టీ లేకుండా పని చేసిన ఐటీసీ కార్మికుడు పైనుంచి కిందపడి మృతి చెందినా కాంట్రాక్టర్లో ఎలాంటి ఉదారత, దయా గుణం కన్పించడం లేదనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కరెంట్ స్తంభాలు వేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా తమతో పని చేయిస్తున్న కార్మికులకు ఏదైనా ప్రమాదం





జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నలు తలెత్తున్నాయి. సేఫ్టీ లేకుండా పనులకు ఎవరు అనుమతులు ఇచ్చారు...? సేఫ్టీ లేకుండా పని చేపిస్తున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ స్తంభాలకు లైన్స్ వేసే సమయంలో రక్షణ పరికరాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, ఏదైనా ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఎవరిస్తారని పలు ప్రశ్నలు, సందేహాలు, విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. గత కొంత కాలం నుంచి ఈ ప్రాంతంలో ఎలక్ట్రికల్ స్తంభాలు వైర్స్ లైన్లో వేస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎటువంటి సేఫ్టీ లేకుండా పనులు చేయిస్తున్నారు. పొట్ట పొట్ట కూటి కోసం ఎక్కడెక్కడి నుండో పని కోసం వచ్చిన కూలీలకు జరగరాని పరిణామాలు ఎదురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ఎద్దేవా చేస్తున్నారు. ఆకాశమంత దూరంలో పోల్స్ ఎక్కించి కనీసం ఆ కార్మికులకు బెల్టులు సైతం ఇవ్వలేని దుస్థితి నెలకొంది. ఒకవేళ ప్రమాదం గనుక జరిగితే కుటుంబాలకు కడుపు కోత మిగిల్చడమే కాంట్రాక్టర్లు లక్ష్యంగా పెట్టుకున్నారనిపిస్తోంది. కాంట్రాక్టర్లు, అధికారులకు కార్మికులు, కూలీల రక్షణ పట్టదా... రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం వీళ్లకు ఉండదా... అని అవాకులు చవాకులు పేలుతున్నారు ఇక్కడి ప్రజానీకం. ఇలాంటి నిర్లక్ష్యపు కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుని వారి లైసెన్స్ లను రద్దు చేయాలని, మరోసారి ఇంత నిర్లక్ష్యంగా పనిచేయకుండా చూడాలని సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. లేని పక్షంలో ఏదైనా ప్రమాదం జరిగితే తీవ్రమైన ఆందోళనలు చేయందుకైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

మద్యం ముద్దు - విద్యాభివృద్ధి వద్దు అనే తరహాలో

# కూటమి ప్రభుత్వం తీరు

: చంద్రశేఖర్ యాదవ్

**అనంతపురం జూన్17సూర్య న్యూస్:** రాష్ట్రంలో విద్యార్థులందరికీ తల్లికి వందనం ఆంక్షలు లేకుండా అమలు చేయాలని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ-గత ప్రభుత్వంలో అమ్మ ఒడి పథకానికి బీజం పడిందన్నారు.పథకాన్ని అర్హులైన వారందరికీ అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. పథకం పేరు మార్చి తల్లికి వందనమని మొదట 18 వేలు ఇస్తామన్నారు.తర్వాత 15 వేలు అని మాట మార్చారన్నారు.తీరా 13 వేలు మాత్రమే అన్నారు.కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన విద్యాభివృద్ధిని వారి అభివృద్ధిని చెప్పుకొని స్థాయికి దిగజారారన్నారు.విద్యార్థుల 2వేల రూపాయలు ప్రభుత్వ అకౌంట్ లోకి మళ్ళించింది దుయ్య బట్టారు.అనేకమందికి ఆంక్షలతో తల్లికి వందనాన్ని దూరం చేసిందని విమర్శించారు.ఆ ఘనత నారా లోకేష్ గారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు.యుడైస్ ప్రకారం రాష్ట్రంలో 87,41,885 మంది విద్యార్థులున్నారని తెలిపారు. అందులో 30 లక్షల విద్యార్థులకు తల్లికి వందనం ఎగొట్టిందన్నారు.67,27,164 ఇస్తున్నట్లు ప్రకటించి తీరా 54,94,703 మందికి మాత్రమేనని ఇచ్చినట్లు ప్రకటించారు. ప్రభుత్వం 13,112 కోట్లు కేటాయించాలి. కానీ ఇచ్చినది 8,745 కోట్లు అన్నారు.అందులోనూ కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ స్కూళ్లకు పూర్తిగా తల్లికి వందనం ఇవ్వలేదన్నారు.తిరుపతి జిల్లా తిక్కవరం మండలంలో గల జడ్పీ స్కూల్ 310 విద్యార్థులు, నంద్యాల జిల్లా గడివేముల జడ్పీ స్కూల్ 355 మంది విద్యార్థులు ప్రకాశం జిల్లా బెస్తవారి మండలం,పిటకాయ పల్లి లో జడ్పీ స్కూల్ 134 మంది విద్యార్థులు ఉంటే ఒక్కరికి కూడా తల్లికి వందనం జమ కాలేదన్నారు. అనంతపురం జిల్లాలో ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు 4,13,160 మంది కాగా ఇందులో అనర్హులు మినహాయిస్తే లక్ష మందికి పైగా అర్హులను అనర్హుల జాబితాలోకి చేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. నాణ్యమైన మద్యం మీద ఉన్న దృష్టి నాణ్యమైన విద్య అమలు చేయడంలో లేదని మండి పడ్డారు.అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఆరు త్రైమాసికాలుగా పెండింగ్లో ఉన్నాయన్నారు.4200 కోట్లు,హాస్టల్ మెయింటెనెన్స్ 2200 కోట్లు మొత్తంగా 6400 కోట్లు బకాయిలను తక్షణం విడుదల చేయాలన్నారు.గత ప్రభుత్వ ఫీజు బకాయిలను 1863 కోట్లు వైయస్సార్సీపి ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేసారు. తక్షణం ఫీజు రియంబర్స్మెంట్, తల్లికి వందనం ఆంక్షలు లేకుండా అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్, జిల్లా కార్యదర్శి అశోక్,నితిన్ నగర అధ్యక్షులు కైలాష్ ప్రధాన కార్యదర్శులు ఫయాజ్,రాహుల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గౌస్,బాషా తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన జెడిఆర్ఎఫ్ సమావేశం

జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాటమే లక్ష్యం

తూర్పుగోదావరి జిల్లా జెడిఆర్ఎఫ్ అధ్యక్షుడిగా పెంకే శ్రీనివాస్ నియామకం

**రాజమహేంద్రవరం (సిటీ)జూన్ 17సూర్య న్యూస్:** జిల్లా లోని రాజమహేంద్రవరంలోని వై జంక్షన్ ఆనం రోటరీ హాల్లో ఆదివారం జర్నలిస్టుల డెమోక్రటిక్ రైట్స్ ఫోరం







(జెడిఆర్ఎఫ్) ఆధ్వర్యంలో ఉభయ గోదావరి జిల్లాల విలేకరుల సమ్మేళనం అట్టహాసంగా జరిగింది.ఉభయ గోదావరి ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జెడిఆర్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు పూలతోట కృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై, విలేకరుల హక్కుల పరిరక్షణపై ప్రసంగించారు. విలేకరుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జెడిఆర్ఎఫ్, ఎటువంటి రాజకీయ ఒత్తిడులకూ లోనవకుండా జర్నలిస్టులకు అండగా నిలుస్తుందని మేడా శ్రీనివాస్ స్పష్టం చేశారు. తప్పుడు కేసులు, బెదిరింపులు ఎదుర్కొంటున్న విలేకరులకు జెడిఆర్ఎఫ్ మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చారు.పెంకే శ్రీనివాస్కు నూతన బాధ్యత ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా జెడిఆర్ఎఫ్ అధ్యక్షుడిగా నేషనల్ న్యూస్ ఎక్స్ప్రెస్ స్టాఫ్ రిపోర్టర్, ఎన్కెన్ టీవీ తెలుగు న్యూస్ ఛానల్ అధినేత పెంకే శ్రీనివాస్ నియమితులయ్యారు. గోదావరి జిల్లాల రీజనల్ సెక్రటరీగా ప్రజా కాంక్ష తూర్పుగోదావరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గుత్తుల మురళీకృష్ణ నియమితులయ్యారు. జెడిఆర్ఎఫ్ అధ్యక్షులు పూలతోట కృష్ణ, కార్యదర్శి మేడా శ్రీనివాస్ వారి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.సంస్థ బలోపేతానికి కృషి చేస్తాం ఈ సందర్భంగా పెంకే శ్రీనివాస్, గుత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి ప్రతి విలేకరి ముందుకు రావాలని, జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జెడిఆర్ఎఫ్ ప్రతి విలేకరికి ఒక భరోసా, ఒక రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లాల రీజనల్ సెక్రటరీ తాటికొండ నరసింహారావు, ఉత్తరాంధ్ర రీజనల్ సెక్రటరీ వాంద్రాశి సత్యదేవ్, వక్తలుగా కేతా శ్రీనివాస్, డివిఎస్ఎన్ మూర్తి పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు.రాజమహేంద్రవరం సహా తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విలేకరులు సభ్యత్వాలు తీసుకొని సంస్థను బలోపేతం చేశారు.

# మామిడికాయల రైతులు ఆందోళన చెందవద్దు

-జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

**రైల్వే కోడూరు జూన్ 17 సూర్య న్యూస్:** మండల పరిధిలోని స్థానిక మైసూర్ వారి పల్లి గ్రామపంచాయతీలో ఉన్న మామిడికాయల యార్డ్ లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో



నిర్వహించిన మామిడికాయల రైతులు డీలర్ల సమన్వయ సమావేశానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మామిడికాయల రైతులు ఎటువంటి ఆందోళనచెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం మామిడి రైతుల యొక్క ఇబ్బందులు గుర్తించి ఫ్యాక్టరీలు ఇచ్చే ధర కాకుండా కిలోకి నాలుగు రూపాయలు చొప్పున రైతుకు ఇవ్వడం జరుగుతుందని వారి ఖాతాలోనే జమవడం జరుగుతుందని తెలియజేస్తూ, రైతులను మోసగించిన అలాగే మండి యజమానులు సిండికేట్ గా మారి రేట్లు నిర్ణయించిన తగు చర్యలు తీసుకుంటామని రాబోయే రోజుల్లో వారి లైసెన్స్ రద్దు చేస్తామని వ్యాపారస్తులను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి మామిడికాయల యార్డ్ లో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఇలా పలు విషయాలయన దృష్టికి రావడంతో సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# బయ్యారం పెద్ద చెరువులో రాత్రి వేళ అక్రమ మట్టి తోలకాలు..!

శని,ఆదివారం అయితే చాలు మట్టి అక్రమార్కులకు పండగే...చెరువు దగ్గర ఎత్తయినా ప్రదేశంలో గుట్టలుగా మట్టి డంపులు ఏర్పాటు

ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..!...చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు..?

**మహబూబాబాద్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి జూన్ 16 సూర్య న్యూస్:**










జిల్లా లోని బయ్యారం మండలంలో నామాలపాడు పరిధిలో ఆదివారం రాత్రి బయ్యారం పెద్ద చెరువు మట్టి కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తొలకాలు సాగిస్తున్నారు.బట్టి యజమానులు వక్రమార్గంలో ప్రభుత్వ ఆదాయానికి రాయాల్టికి గండి కొడుతూ శనివారం, ఆదివారం రాత్రి వేళల్లో నిబంధనలు ఏవి మాకు లేవంటూ రాజు మార్గంలో రాత్రి వేళలో బయ్యారం పెద్ద చెరువులో మట్టిని రెండు జేసిబి యంత్రాల సహాయంతో మట్టి తొవ్వుతూ చెరువు పక్కనే ఉన్నమెట్టప్రాంతంలోమట్టినిగుట్టలుగా,డంపులుగా నిలువ చేసుకుంటున్నారు.దీని ద్వారా మైనింగ్ శాఖకు రావాల్సిన రాయాల్టీ లక్షల రూపాయిలకు గండిపెడుతున్నారు.అక్రమ మట్టి తోలకాలు అరికట్టవలసిన అధికారులు మీనా వేషాలు లెక్కడుతూ మాకేమీ పట్టవంటూ అక్రమ మట్టి తోలకాలపై కన్నెత్తి చూడకపోవడంపై మండల ప్రజలలో స్థానికులలో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.మండలంలో సుమారుగా 30 నుంచి 40 ఇటుక బట్టీలు తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.వీటిలో కొన్ని బట్టీల యజమానులు,తమ రాజకీయ పలుకుబడి తో ఎటువంటి అనుమతి లేకుండా,తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.బట్టి వ్యాపారులు తమ మట్టి కోసం అనుమతుల లేకుండా చెరువు శిఖం భూములలో కొంతమంది ఎటువంటి సేద్యం చేయకున్నా గతంలో రెవెన్యూ అధికారులు సుమారుగా వందల మందిరైతులకు, నామలపాడు, రాయకుంట చెరువు, ముందు కొత్తగూడెం, సుద్దరేవు, కిష్టాపురం, కాచన పల్లి, మూలపోచారం గ్రామాల రైతులకు సాగు పట్టాలు ఇచ్చి ఉన్నారు.ఇదే అదునుగా భావించి శిఖం భూములలో సేద్యం కానీ భూములను రికార్డులలో చూపెట్టి మైనింగ్ శాఖ ద్వారా మట్టి అనుమతులు పొంది,తమకు కావలసిన మట్టిని మైనింగ్ శాఖకు రాయాల్టీ ద్వారా క్యూబిక్ మీటర్ కి 45 రూపాయలు చొప్పున మీ సేవ ద్వారా ఆన్లైన్ ద్వారా చెల్లించి మట్టిని తరలిస్తున్నారు.ఇంతవరకు బాగానే ఉన్నా, కొంతమంది నిబంధనలకు తూట్లు పొడుస్తూ,మైనింగ్ శాఖ,రెవిన్యూ,ఐబి శాఖ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు.

**గుట్టలుగా మట్టి డంపులు..!** చెరువులో మట్టిని పలుచోట్ల డంపులుగా నిలువ చేసిన మట్టి సుమారుగా 1500 నుండి 2000 ట్రాక్టర్ ల మట్టి డంపులుగా నిల్వ చేసి, నిలువచేసిన మట్టి ని బట్టి యజమానులు, తమ తమ భట్టిలలో ఉన్న మట్టి వాడకం తర్వాత,నిల్వ చేసిన మట్టిని (డంపులను) అన్ సీజన్ టైములో ట్రాక్టర్ లతో వారి,వారి బట్టీలకు తరలించనున్నట్లు స్తానికులు ఆరోపిస్తున్నారు.

**ఇరిగేషన్ అధికారి కృష్ణ వివరణ కోరగా:-** బయ్యారం చెరువు మట్టి అనుమతులపై ఇరిగేషన్ శాఖ ఎటువంటి అనుమతులను మంజూరు చేయలేదు.చెరువు శిఖం భూములలో గతంలో రెవెన్యూ అధికారులు మట్టి కోసం రైతుల పట్టా శిఖం భూములలో మట్టి అనుమతులు ఇచ్చారు.మట్టి విషయంపై మాకేమి సంబంధం లేదు.

**మహబూబాబాద్ జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణను వివరణ కోరగా:-** బయ్యారం చెరువు మట్టి అక్రమ తోలకాలపై వివరణ కోరగా మే 14 నుండి మే 30 వరకు నామాలపాడు ఇటుక బట్టి వారు ఏడుగురు మాత్రమే మా నుండి అనుమతి తీసుకుని ఒక్కొక్కరు 300 నుండి 500 క్యూబిక్ మీటర్లకు మాత్రమే ఆన్ లైన్ ద్వారా అనుమతి పొంది మట్టి తీసుకున్నారని,ఈ మధ్యకాలంలో ఎవరికి మా శాఖ నుండి మట్టి అనుమతులు మంజూరు చేయలేదు. ఎవరైనా రాత్రి సమయంలో చెరువు శిఖం భూమిలో అక్రమ మట్టి తోలకాలు చేసినట్లయితే,వారి అక్రమ డంపులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకునేందుకు, తాహశీల్దార్ కు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని దీనిపై రెవెన్యూ ,పోలీస్, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా రైడింగ్ నిర్వహించి, యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

**బయ్యారం మండల తాహశీల్దార్ నాగరాజు వివరణ కోరగా:** బయ్యారం పెద్ద చెరువు పరిధిలో ఈ సంవత్సరం జూన్ 1 నుండి నేటి వరకు ఎవరికీ శిఖం రైతులు పట్టా భూముల నుండి మట్టి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఎవరు మట్టి అనుమతులు పొందలేదు.ఎవరైనా అక్రమ మట్టితోలకాలు నిర్వహిస్తే,రెవిన్యూ యాక్ట్ ప్రకారం, వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

యోగాంధ్ర ప్రాక్టీస్ ప్రోగ్రాంలో....

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**హొలగుంద జూన్17సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం యోగాంధ్ర ప్రాక్టీస్ ప్రోగ్రాం ను విద్యార్థులతో చేయించారు.



ఎంఈఓ సుధారాణి, జగన్నాథం, హెచ్ఎం కబీర్ సాబ్, ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాథాచారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు యోగేంద్ర దినోత్సవం పురస్కరించుకొని, రిహార్సల్ ప్రోగ్రామ్ను చేశారు. ఇందులో విద్యార్థులు పాఠశాల ఆవరణలో యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 21న అంతర్జాతీయ యోగా డే లో భాగంగా చేయాల్సిన యోగాసనాలను చేశారు. విద్యార్థులు చేసిన యోగాసనాలను ఎంఈఓ, హెచ్ ఎం ఉపాధ్యాయులు తదితరులు చూసి ఆనందించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో అలవర్చుకోవాలని, యోగా ద్వారా మానసిక ఉల్లాసం ప్రశాంతత ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఎస్ఎంసి మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లపురెడ్డి పల్లె గ్రామంలో... పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పులివెందుల టౌన్ జూన్ 17సూర్య న్యూస్:** పులివెందుల మండలం లోని నల్లపురెడ్డి పల్లె గ్రామ రైతుసేవా కేంద్రం నందు మంగళవారం మండల వ్యవసాధికారి అధ్యాక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏడిఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు స్వచ్ఛందంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం లో పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం ఉద్యాన అధికారి





రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఉందని అందువలన గెల వేయని చెట్లకు ప్రొపెకోనాజోలు 2 ఎంఎల్ ఒక లీటర్ కు హార్టికల్చర్ మినరల్ ఆయిల్ 10 ఎంఎల్ ఒక లీటర్ కు కలిపి పిచికారీ చేసుకోవాలని గెల వేసిన చెట్లకు ప్రొపెకోనాజోలు, డిఫెనాకానాజోలు మందు మిశ్రమాన్ని పిచికారీ చేసుకోవాలని అన్నారు. మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకిన ఆకులను కోసివేయాలని, భూమిలోని తేమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని తెలియజేసారు. ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా మరియు పోటాష్ లను డ్రిప్ లో పంపించాలని తెలియజేసారు. వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, గురించి వివరిస్తూ సబ్సిడీ కి జిప్సం కావలసిన రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఏపీసిఎన్ఎఫ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఘన జీవామృతం తయారీ విధానాన్ని రైతు లకు వివరించారు. ఈ కార్యక్రమములో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులు రాఘవ, కీర్తన, మల్లికార్జున, ఎలీషా పాల్గొన్నారు.

గన్నవరం నియోజకవర్గంలో 1200 ఓటర్లు మించిన

# పోలింగ్ బూత్‌లు పునర్ వ్యవస్థీకరించాలి

**గన్నవరం జూన్ 17 సూర్య న్యూస్:** టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు గన్నవరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఎ.ఇ.ఆర్.ఓ. కె.వి.శివయ్యభారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ సూచనలతో ఈరోజు ఉదయం గన్నవరం తహశీల్దారు కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ ఎ.ఇ.ఆర్.ఓ. మరియు మండల తహశీల్దారు కె.వి. శివయ్య అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి ఓటర్ల తాజా పరిస్థితి, పోలింగ్ బూత్ ల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కె.వి. శివయ్య మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో నేటికీ నాలుగు మండలాల్లో 2,79,994 మంది ఓటర్లుగా నమోదయ్యారని, విజయవాడ రూరల్ మండలంలో 89,315 మంది, గన్నవరం మండలంలో 74,678 మంది, బాపులపాడు మండలంలో 72,088 మంది, ఉంగుటూరు మండలంలో 43,913 మంది ఓటర్లుగా నమోదయ్యారని గత సాధారణ ఎన్నికల నాటికి నియోజకవర్గంలో 306 పోలింగ్ స్టేషన్లు వుండగా రాజకీయ పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు బాపులపాడు మండలం, కాకులపాడు గ్రామం నుంచి విడగొట్టి రంగయ్యప్పారావుపేట గ్రామానికి ప్రత్యేకంగా 240 నెంబరుతో కొత్తగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-





ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాకృష్ణారావు మాట్లాడుతూ నియోజక వర్గంలోని మొత్తం 4 మండలాల్లో ప్రస్తుతం వున్న 307 పోలింగ్ స్టేషన్లలో 41 పోలింగ్ బూత్లలో 1200 ఓటర్లు మించి వున్నారని తాజాగా భారత ఎన్నికల సంఘం మార్గదర్శక సూత్రాల ప్రకారం వీటిని పునర్వ్యవస్థీకరించి రెండు పోలింగ్ స్టేషన్లుగా విడగొట్టి పోలింగ్ సమయంలో ఓటర్లు నిర్ణీత సమయానికే సక్రమంగా ఓట్లు వేసుకోవటానికి అవకాశం కల్పించాలని ఈ పోలింగ్ స్టేషన్ లలో గత సాధారణ ఎన్నికల్లో విపరీతమైన రద్దీవలన రాత్రి 8.00 గంటల వరకు పోలింగ్ జరిగిందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అట్లాగే విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో ప్రస్తుతం 886 ఓట్లతో వున్న పోలింగ్ బూత్ 51కి సంబంధించిన ఓటర్లు రైల్వే ట్రాక్ అవతలి వైపున ఎక్కువమంది ఉన్నందున అక్కడే ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బాపులపాడు మండలం, సింగన్నగూడెం గ్రామంలో 1,002 మంది ఓటర్లతో ప్రస్తుతం పోలింగ్ స్టేషన్ 184 గ్రామంలోని ఇరుకు గదిలో వున్న మండల పరిషత్ పాఠశాలలో వున్నదని దీనిని గ్రామంలోని ఇదే గ్రామంలో విశాలంగా అందరికీ అందుబాటులో వున్న ప్రభుత్వ కమ్యూనిటీ హాలులోకి మార్చాలని సమావేశం సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఇదే విషయాలను గన్నవరం నియోజకవర్గ ఎలక్ట్రో రూరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరువ్రాసిన విజ్ఞాపన పత్రాన్ని ఎ.ఇ.ఆర్.ఓ. కె.వి.శివయ్యకు అందజేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు చిమటా రవివర్మ (జనసేన), తంగిరాల శ్రీనివాసరావు (టి.డి.పి.), నాదెండ్ల మోహన్ (బి.జె.పి.), ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు కె. లక్ష్మినాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సింగారెడ్డి పల్లెలో పొలం పిలుస్తుంది

**సీతారామపురం జూన్ 17 సూర్య న్యూస్:** మండలంలోని సింగారెడ్డి పల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి. చెన్నారెడ్డి



నిర్వహించారు. ఖరీఫ్ 2025 సంవత్సరానికి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సింగారెడ్డి పల్లి గ్రామంలో ప్రస్తుతం మొక్కజొన్న పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న సందర్భంగా ఎరువుల యాజమాన్యం, సేంద్రియ ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు. పచ్చిరొట్ట విత్తనాలు, జనములు వాడటం వల్ల ఉపయోగాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుధీర్ కుమార్, వీఏఏ స్వప్న రైతులు పాల్గొన్నారు.

### వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షులుగా
## గొల్ల వెంకటేష్

**తుగ్గలి జూన్ 17 సూర్య న్యూస్:** మండల పరిధిలోనే ముక్కెళ్ల గ్రామానికి చెందిన గొల్ల వెంకటేష్ ను వైఎస్ఆర్సిపి రైతు విభాగపు మండల అధ్యక్షులుగా నియమిస్తూ వైఎస్ఆర్సిపి



కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు వెళ్ళువడ్డాయి. ఈ సందర్భంగా వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షులుగా నియామకమైన గొల్ల వెంకటేష్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రైతు భరోసా, సున్నా వడ్డీ రుణాలు, వైయస్సార్ బీమా సౌకర్యం, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. రైతన్నకి సున్నా వడ్డీ రుణాలు లేవని, పంటల భీమా పథకం లేదని , రైతులకు సంవత్సరానికి రూ 20 వేలు ఇస్తానన్న కూటమి ప్రభుత్వం ఇంతవరకు రైతుల కు ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. అందువల్ల రైతుల అభివృద్ధి కోసం రైతులతో కలిసి పోరాటాలు చేసేందుకు వైఎస్ఆర్సిపి పార్టీ ముందుంటుందని అన్నారు. తనకు పదవి ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు, మండల వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

### హొళగుంద సంత మార్కెట్లో సిసి రోడ్డుకు
## భూమి పూజతో పనులు ప్రారంభం

**హొళగుంద జూన్ 17 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక కాయగూరల మార్కెట్ నందు సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్



ఆధ్వర్యంలో సంత మార్కెట్ కు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు భూమి పూజను చేసి పనులు ప్రారంభించారు. వర్షాకాలం నందు సంత మార్కెట్లో అడుగు పెట్టాలంటే, ప్రజలు ఎంతో ఇబ్బంది పడే వారిని, అయితే ప్రస్తుతం మార్కెట్ నందు సీసీ రోడ్డు వేయటంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు రవికాంత్, ఈశ్వరప్ప, గుత్తేదారుడు హుస్సేన్ పీరా, పంచాయతీ సిబ్బంది వీరభద్ర, గోపాల్, రమేష్, మార్కెట్లోని వ్యాపారస్తులు ఎమ్మెస్, కలాం, సెమివుల్లా మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## విరుపాక్షి నోరు అదుపులో పెట్టుకో..!

### మోసాల ప్రభుత్వం పోయింది..ఎమ్మెల్యే పై టిడిపి నాయకులు ఫైర్

**దేవనకొండ జూన్17 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో సర్పంచ్ కార్యాలయంలో టిడిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.అనంతరం తెదేపా నాయకులు మాట్లాడుతూ



నిన్నటి దినమున ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కూటమి ఏడాది పాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించి సీఎం చంద్రబాబు ప్రజలను మోసం చేశారని విమర్శించడం జరిగిందని కుట్రలు, వైసీపీ పాలనలో కుతంత్రాలతో సాగిన ఐదేళ్ల మోసాల వైసిపి ప్రభుత్వం పోయి మాట నిలబెట్టుకునే చంద్రన్న వచ్చారని పేర్కొన్నారు.బాధ్యతలు చేపట్టిన రోజు నుంచేహామీలను నెరవేర్చడం ప్రారంభించారని అన్నారు. నిరుద్యోగుల ఆశలను నెరవేరుస్తూ ఏకంగా 16,347 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేలా మెగా డీఎస్సీపై సంతకం చేశారని అన్నారు. వైసీపీ మళ్ళీ అధికారంలోకి రావటం అనేది ఓ కలగానే మిగులుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలో వైసీపీకి జగన్ గట్టిగా బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేసినా జగన్ కు సిగ్గు రాలేదని విమర్శించారు.వైసీపీ సోషల్ మీడియా సైకోలు సొంత తల్లి, చెల్లిని అసభ్యంగా వేధిస్తే పైశాచిక ఆనందం పొందిన నీచమైన వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు.సీఎం చంద్రబాబు కన్నెర్ర చేస్తే జగన్ రాష్ట్రంలో తిరగలేదన్నారు.అన్న క్యాంటీనలను జగన్ రెడ్డి కక్షపూరితంగా మూసివేయించారని, కానీ పేదల ఆకలిని గుర్తించిన చంద్రబాబు వాటిని తెరిపిస్తున్నారని అన్నారు. వైసీపీ విధ్వంసాల పాలన ముగిసిందని, ఇక నుంచి ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, మలకన్న, మాల బండ్లయ్య, కప్పట్రాళ్ల మల్లికార్జున, సుభాన్, వెంకట స్వామి గౌడ్, భాస్కర్,టిడిపి వార్డు నెంబర్లు సుభాన్, కుక్కల కాసిం, రాముడు, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## డిఎల్పిఓ వెంకటరమణ ఆకస్మిక తనిఖీ

**కొడవలూరు జూన్ 17సూర్య న్యూస్:** మండలంలోని రేగడి చలిక గ్రామం నందు ప్రస్తుత పంచాయతీ నందు అభియోగం జరిగినట్టు ప్రభుత్వానికి సమాచారం అందగా,



ఈరోజు కావలి డిఎల్పిఓ పంచాయతీ కార్యాలయం తనిఖీ చేశారు. రేగడి చెలిక పంచాయతీ సర్పంచ్ నల్లావుల శ్రీనివాసులుపై అభియోగం ఉందని DLPO విచారణ జరుపగా, పూర్తిస్థాయిలో నివేదిక వచ్చినట్లయితేపై అధికారులకు తెలియపరిచి, నిజంగా దుర్వినియోగం జరిగినట్లయితే తప్పకుండాతగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాసేపు టీచర్‌గా మారిన కలెక్టర్

### తాను చెబుతూ పిల్లలతో చెప్పిస్తూ

**పాణ్యం జూన్ 17 సూర్య న్యూస్:** మండల సమీపంలోని సుగాలి మెట్ట వద్ద గల ఏపీ మోడల్







పాఠశాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మోడల్ పాఠశాలలోని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చ టిస్తూ విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి వసతి,అప్రోచ్ రోడ్డు సమస్యగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య,హాజరు శాతం సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయోగశాలలోని అన్ని పరికరాలు ఉన్నాయా లేదా సంబంధిత వివరాలపై ఆరా తీశారు.మోడల్ పాఠశాలతో పాటు చుట్టూ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలకు అవసరమైన త్రాగునీటి వసతి, సీసీ రోడ్డు తదితర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పదవ తరగతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులతో ముచ్చటిస్తూ ఉపాధ్యాయురాలిగా మారి ఇంగ్లీష్ క్లాస్ తీసుకొని పాఠ్యాంశాలపై ఎలా ఆలోచించాలి,భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి తదితర అంశాలపై విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తూ ఆహార పదార్థాలను పిల్లలకు తినిపించారు.వంటశాల,స్టోర్ రూంలో నిల్వ ఉన్న సరుకులు, సరుకుల నాణ్యతను ఆమే పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహార పదార్థాలను అందించాలని సూచించారు.ఏపీ మోడల్ స్కూల్ ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ దినేష్,ఎంఈఓ కోటయ్య,పాఠశాల అధ్యాపకులు,సిబ్బంది ఉన్నారు.

### ఆంధ్ర రాష్ట్రంలో జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్న
## అభివృద్ధి, సంక్షేమం

### రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ

**గోరంట్ల జూన్ 17 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జోడుగుర్రాల్లా అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి





శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ నెల 21న అన్నదాత సుఖీభవ పథకాన్నిప్రారంభించనున్నామన్నారు. మద్యం కేసు విషయంలో చట్టం తనపని తాను చేసుకుపోతోందని, ఇందులో ఎవరి జోక్యమూ లేదని స్పష్టంచేశారు. జగన్ అరాచక పాలనను తట్టుకోలేక ప్రజలు ఆయన్ను అధికారం నుంచి డైవర్ట్ చేశారని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం మంగళవారం గోరంట్ల మండలం కల్లితండాకు వచ్చిన సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలవుతున్నాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలుచేస్తున్నారన్నారు. వితంతు, వృద్ధాప్య పెన్షన్లతో పాటు దివ్యాంగుల పెన్షన్లు పెంచామన్నారు. స్పౌజ్ పెన్షన్లను కూడా అందజేయబోతు న్నామన్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. ఉచిత ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో భారీ ఎత్తున రహదారులను నిర్మిస్తున్నామన్నారు. పాఠశాలలు, హాస్టళ్లు, ఇంటర్ కళాశాల్లో సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లు, పాఠశాలలకు మరమ్మతులతో పాటు అర్థాంతరంగా నిలిచిపోయిన భవనాల నిర్మాణాలు చేపట్టామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు చొప్పున్న అందజేస్తున్నామన్నారు. అందులో రూ.2 వేలు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకోసం రాష్ట్రంలో భారీ ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీని నిర్వహిస్తున్నామన్నారు. గోరంట్ల పట్టణ కేంద్రంలో 80 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్ నిర్మాణంకు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులతో కలిసి భూమి పూజచేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, ఉత్తమ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, సుబ్బారెడ్డి, గిరిధర్ గౌడ్, షేక్ అజంతుల్లా, కురుమల జయరాం, బీరే వేణుగోపాల్ రాయల్, సర్పంచ్ సరోజ నాగేనాయక్,ఉమర్ ఖాన్, వృషభ దేవుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో ఎంపికైన 89 మంది యువతి, యువకులు

**పులివెందులటౌన్ జూన్ 17సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళాను న్యాక్



బిల్డింగ్ నందు నిర్వహించారు. ముఖ్య అధిదిగా పులివెందుల సర్కిల్ ఇన్స్పెక్టర్ చాంద్ భాష, న్యాక్ ఇంచార్జ్ చెన్నకేశవ హాజరయ్యారు. అర్బన్ సీఐ చాంద్ భాష మాట్లాడుతు జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇలాంటి జాబ్ మేళాలు ప్రతి నెల జిల్లాలోని నియోజకవర్గలలో జరుగుతాయని వివరించారు.ఈ కార్యక్రమానికి 10 సంస్థల అధికారులు హాజరయ్యారని ఆయన వివరించారు. మొత్తం 276 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో 89 మంది ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్డిసి కోఆర్డినేటర్లు పృద్వి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికి వెళ్దాం..వైకాపా...
## దుష్ప్రచారాన్ని తిప్పికొడతాం

**రాయదుర్గం జూన్ 17 సూర్య న్యూస్:** తల్లికి వందనంపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని టిడిపి శ్రేణులకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.”తల్లికి వందనం”కార్యక్రమం ద్వారా పేద పిల్లల చదువులకు ప్రభుత్వము



ఆర్థిక భరోసా ఇస్తోందని రాయదుర్గం ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు. ఈ బృహత్తరమైన పథకంతో లక్షలాది మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు చలవతో ఆర్థిక సాయం అందుతుండటం పట్ల ఆనందం వెల్లివిరుస్తోంది.ఆ పథకం “నా భూతో నా భవిషత్” అని ఆనందం వ్యక్తపరిచారు. లబ్దిదారులు స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆనందం వ్యక్తపరుస్తున్నారన్నారు. ఐతే వైకాపా మాత్రం దుష్ప్రచారం చేస్తూ. సాక్షి సొంత మీడియాలో ఆపద్దలు వల్లివేస్తోందని ఆగ్రహం వ్యక్తపరిచారు. తప్పుడు ప్రచారంతో నానాయాగి చేస్తూ వివాదాస్పదం చేయాలనే వైకాపా ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి లబ్దిదారుల ఆనందంతో పాలు పంచుకొంటామని తెలిపారు.ప్రజలు మెచ్చిన పథకాన్ని వీలైతే అభినందించాలని లేదా మౌనంగా ఉండాలని పేర్కొన్నారు. జగన్ పాలనలో ఆగిపోయిన అభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో తిరిగి ప్రారంభమైందని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలను ఆపివేయగా 68 కార్యక్రమాలను తిరిగి ప్రారంభించినట్లు వివరించారు.”అమ్మ ఒడి” పేరుతో ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తానన్న హామీని జగన్ నీరుగార్చారని ధ్వజమెత్తారు. ఇలాంటి నయవంచకుడు అతని పార్టీ, మీడియా వండివార్చే ఆపద్దాలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్ సరఫరా చేస్తున్న యువకుడు అరెస్ట్

### కోరుకొండ పోలీసుల పట్టివేత...గోదావరి జిల్లాల్లో నయం కోక్ చలామణి నిందితుడి వద్ద నుంచి డ్రగ్స్ స్వాధీనం

**తూర్పుగోదావరి/కోరుకొండ జూన్ 17సూర్య న్యూస్:** : జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పట్ల పోలీసులు జల్లె









పడుతున్నారు.గోదావరి నదీ తీర ప్రాంతాలుగా పేరుగన్న గంగవరం, గోకవరం, కామాజిపేట,చంద్రపట్టు తదితర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారం మేరకు కోరుకొండ పోలీసులు బుధవారం ఉడికిన చెరువులో చేప పట్టినట్టు నిందితుడిని అరెస్ట్ చేశారు.రాజోలు మండలం కేంద్రానికి చెందిన కత్తి శరత్ అనే యువకుడు గోదావరి వర్షన్ వద్ద డ్రగ్స్ సరఫరా చేస్తున్న సమయంలో పట్టుబడ్డాడు. అతడి వద్ద నుంచి ,మూడ్ సిరంజ్, , ఎల్ఎస్డీ బ్లాట్, 100 గ్రాముల నయం కోక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నెంబర్ 36/2025గా నమోదు చేసి, ఎన్ డి పి ఎస (%చీణూూ%) చట్టం సెక్షన్ 8(%ఎ) తీ/ష 20(ఎ)(అఅ)(దీ%) కింద విచారణ చేపట్టారు.ఈ దాడుల్లో ఎస్ ఈ బీ డిపార్ట్మెంట్ నుండి హెడ్ కాని స్టేబుల్ భాస్కర్, డీ అండ్ పి ఆర్ ఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదకర మాదకద్రవ్యాలపై నిఘా కొనసాగుతుంది.కేంద్రీయ దర్యాప్తు సంస్థల సూచనలతో జిల్లా పోలీసు అధికారులు డ్రగ్స్ ముఠాలపై కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. విద్యార్థులు, యువతను మాయమాటలతో వేధించే డ్రగ్స్ గ్యాంగ్ లను అడ్డుకునే దిశగా ప్రత్యేక దర్యాప్తు బృందాలు పని చేస్తున్నాయి. ఈ కేసును చేదించిన ఇద్దరు కానిస్టేబుల్స్ లను కోరుకొండ పోలీస్ సర్కిల్ హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ భాస్కర్ నేరస్తులకు సింహ స్వప్నంగా మారారు . వీరిని నేరాల కట్టడిలో ఎంతగానో ప్రోత్సహిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఎస్ పి , నార్త్ జోన్ డి ఎస్ పి, కోరుకొండ సి ఐ, ఎస్ ఐ లను కోరుకొండ మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# యోగాను ప్రతి ఒక్కరూ... అలవాటు చేసుకోవాలి

**ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్**

**ఆలూరు (రూరల్) జూన్ 17 సూర్య న్యూస్ :** యోగాను ప్రతి ఒక్కరు తమ దైనందిక జీవితంలో అలవాటు చేసుకొని మానసిక ప్రశాంతతను పొందాలని ఆలూరు టిడిపి

ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఆయన తన స్వగృహంలో యోగా సనాలు చేసి ప్రజలు కూడా యోగాసనాలు చేయటం అలవాటు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 21వ తేదీన జరుపునున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించి ప్రజల్లో యోగాపై అవగాహనతో పాటు చైతన్యం తెచ్చుకొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా పురస్కరించుకోవాలని ప్రతి ఒక్కరూ ఆరోజు యోగా డే ను జయప్రదం చేయాలని సూచించారు. యోగా చేయడం వల్ల మంచి ఆరోగ్యం మనసుకు ప్రశాంతత లభిస్తుందని అలాగే శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు యోగ ఎంతో దోహదపడుతుందని అన్నారు.యోగా దినసరి ఒత్తిడిని తగ్గించడంలోనూ చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

# టిబి (క్షయ)ని పారదోలుదాం

**ఎలార్తి గ్రామంలో క్షయ పై అవగాహన కార్యక్రమం**

**హొళగుంద జూన్ 17 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో క్షయ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది డాక్టర్ న్యూటన్ మరియు సిహెచ్ఓ




చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ న్యూటన్ మాట్లాడుతూ టీబీ అంటువ్యాధి అని, దగ్గినప్పుడు తుమ్మినప్పుడు ఒకరి నుండి ఇంకొకరికి క్షయ వ్యాపిస్తుందని, రెండు వారాల కన్నా ఎక్కువగా దగ్గు ఉండి బరువు తగ్గటం జ్వరం రావడం రక్తం పడుట వంటి లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక పీహెచ్సీకి వెళ్లి చికిత్సను పొందాలని సూచించారు. ఆరు నెలల పాటు టీబి మందులు వాడితే, క్షయను పూర్తిగా నిర్మూలించవచ్చునని తెలిపారు. క్షయ వ్యాధి ఉన్నవారు కచ్చితంగా రెండు నెలలకు ఒకసారి గల పరీక్ష చేయించుకుని, ఖరీదైన టీబి మందులను ఉచితంగా ఉచితంగా పొందాలని క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మంగమ్మ, కరీం ,నీరజ (ఎం ఎల్ హెచ్ పి) ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో... పోస్ట్ ఆఫీస్ వద్ద భారీ జనం

**తల్లికి వందనం కోసం క్యూ కట్టిన జనం**

**ఎమ్మిగనూరు టౌన్ జూన్ 17 సూర్య న్యూస్:** ప్రభుత్వ పథకమైన తల్లికి వందనం నిధులు తల్లుల ఖాతాల్లో జమ కావడంతో ఎమ్మిగనూరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద





మంగళవారం ప్రజలు భారీగా తరలివచ్చారు. అన్ని గ్రామాల నుంచి వేలాది మంది మహిళలు, కుటుంబ సభ్యులు నిధులు డ్రా చేసుకోవడానికి ఎమ్మిగనూరు పోస్ట్ ఆఫీస్ ప్రధాన కేంద్రానికి చేరుకున్నారు. ఫలితంగా బ్యాంకులు, పోస్టాఫీసుల వద్ద రద్దీతో కిక్కిరిశాయి. ప్రభుత్వం మాతృత్వాన్ని గౌరవించే ఉద్దేశంతో తల్లుల అకౌంట్లకు నేరుగా నిధులు జమ చేసే విధానం మహిళల్లో విశ్వాసం పెంపొందించడమే కాకుండా కుటుంబ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తోంది. ఎమ్మిగనూరు చోటుచేసుకున్న తల్లికి వందనం డబ్బులు తల్లులు, యువతులు, వృద్ధులు సమయానికి ముందే బ్యాంకుల వద్ద బారులు తీరారు. కొందరు పిల్లలతో కూడి వచ్చారు. తల్లుల ఖాతాల్లోకి నిధులు జమకావడాన్ని ధృవీకరించేందుకు మొబైల్ ఫోన్‌లు చేతిలో పట్టుకొని సంతోషంగా మాట్లాడుకుంటూ కనిపించారు. బ్యాంకు సిబ్బంది నిధుల పంపిణీ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు శ్రమించారు. అయినా రద్దీ అధికంగా ఉండడంతో కొన్ని చోట్ల క్యూలైన్లు గంటలకొద్దీ నిలిచాయి. బ్యాంకు ల వద్ద కూడా ఇదే దృశ్యం కనిపించింది. ఏటీఎంల వద్ద నగదు డ్రా చేసేందుకు వచ్చిన వారితో ట్రాన్సాక్షన్‌ల సంఖ్య ఒక్కరోజులోనే రెట్టింపు అయింది.ఎమ్మిగనూరు సబ్ పోస్ట్ మాస్టర్ గురు లింగయ్య మాట్లాడుతూ పథకం లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు అందకపోవడంతో ఈ ఖాతాలు తెరవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని పేర్కొన్నారు. "తల్లికి వందనం" పథకం కింద నగదు జమకాని వారికి ఐపీపీబీ ఖాతా తప్పనిసరి అని అధికారులు చెప్పడంతో, గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తున్నారు.ఈ రద్దీని నియంత్రించడానికి, ఖాతాలు త్వరగా తెరిచేందుకు పోస్టాఫీసు అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.తల్లికి వందనం" పథకం కింద నగదు జమ అయినవారికి రోజు కి 5 లక్షలు డ్రా చేసి లబ్ధిదారులకు ఇచ్చేస్తున్నామని సబ్ పోస్ట్ మాస్టర్ గురు లింగయ్య తెలిపారు.

# రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేసుకోవాలి

**పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏవో డి. పాప కుమారి**

**మాచర్ల (రూరల్) జూన్ 17 సూర్య న్యూస్ :** రైతులు తప్పనిసరిగా మెట్ట పంటలు వేసే ముందు పచ్చి రొట్ట పైరులను వేసుకోవాలని మాచర్ల మండల వ్యవసాయ అధికారి డి.




పాపకుమారి తెలిపారు. మంగళవారం నాడు ఖరీఫ్ 2025 - 26 సీజన్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని కంభంపాడు గ్రామంలో నిర్వహించారు. ఆ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అధికృత డీలర్ దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన విత్తన బిల్లును తప్పనిసరిగా అడిగి తీసుకోవాలని కోరారు. పంట కాలం పూర్తయ్యే వరకు బిల్లును భద్రపరుచుకోవాలని తెలిపారు. రైతులు సాగు చేసే పంటలను రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిబ్బంది, కంభంపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు దొంగరి అనురాధ మరియు ఖమ్మంపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జనవాణి వేదికగా ప్రజల సమస్యలకు పరిష్కారం

**గత వైసీపీ హయాంలో భూముల రీ సర్వేలో అవకతవకలు...విద్యుత్ శాఖ అధికారుల సేవలు ప్రశంసనీయం ఎమ్మెల్యే బత్తుల**

**తూర్పుగోదావరి /కోరుకొండ జూన్ 17సూర్య న్యూస్:**





మండల పరిధిలో ని గాదరాడ గ్రామంలో సోమవారం నిర్వహించిన జనవాణి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు ఫిర్యాదుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుగా విని, తక్షణమే సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పలు సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భూముల రీ సర్వేలో అనేక అవకతవకలు జరిగాయని, వాటి సవరణకు కృషి చేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాల విషయంలో కూడా అవినీతి, బలవంతపు వసూళ్లకు సంబంధించిన పలు ఫిర్యాదులు రావడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. %యూ%లు డ్వాక్రా మహిళలపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రొడక్ట్ ల పేరుతో రూ. 1000 వసూలు చేసిన విషయాన్ని విచారించి, బాధ్యులపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యుత్ సరఫరాలో అభినందనీయం సేవలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా బాగా మెరుగుపడిందని, గాదరాడలో కొత్తగా 8 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. "రైతులు పొలాలకు వచ్చే సమయానికే కరెంట్ అందిస్తున్నాం. విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం సేవలం దిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను" అన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రతి అర్హునికీ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే రూ. 8700 కోట్లను మహిళల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రీ సర్వే పొరపాట్లతో, లేదా విద్యుత్ బిల్లులకు తప్పుగా ఆధార్ లింక్ కావడం వల్ల పథక లబ్ధిదారులు నష్టపోతున్నట్లు గుర్తించామని, ఇలాంటి సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**350 ఫిర్యాదులు - అనేక సమస్యలకు తక్షణమే స్పందన:-** జనవాణి వేదికపై మొత్తం 350 ఫిర్యాదులు అందాయని, వాటిలో రోడ్లు, డ్రైనేజీలు, సాగునీటి చెరువులు, సర్వే పొరపాట్లకు సంబంధించి ప్రధానంగా పేర్కొనబడినట్లు తెలిపారు. మండల, జిల్లా సర్వేయర్‌లతో చర్చించి సర్వే సిబ్బందిని మార్చి భూముల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా రాజమండ్రి సహా మూడు మండలాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేయటం మానుకోవాలి

**వైకాపాకు ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ హితవు**

**ఆలూరు (రూరల్) జూన్ 17 సూర్య న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై వైకాపా ప్రభుత్వం కావాలనే విష ప్రచారం చేస్తోందని ఇకపై ఇలాంటి ప్రచారాలకు స్వస్తిఫలకాలని



ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ వైకాపాకు హితవు పలికారు. స్థానిక ఆలూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, వైకాపా చేస్తున్న అపప్రచారాన్ని తిప్పి కొట్టారు. కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తుందని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా నేరుగా తల్లుల ఖాతాలో ఒక్కొక్కరికి 13 వేల రూపాయల చొప్పున జమ చేశామని అందులోనూ ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులను జమ చేసిన ఘనత కేవలం ఒక చంద్రబాబుదని అన్నారు. అలాగే సీఎం చంద్రబాబు మరియు డిప్యూటీ సీఎం పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. జగన్ వైకాపా నాయకులు మాత్రం రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమం చేయటం కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే గత ఎన్నికలలో బుద్ధి చెప్పారని అందుకే 11 సీట్ల పరిమితం అయ్యారని ఈ విషయాన్ని మరచి వైకాపా నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2029 లో కూడా ప్రజలే వైకాపాకు బుద్ధి చెబుతారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ అండ్ కో మరియు వైకాపా నాయకులు విషప్రచారాలు మానుకొని, రాష్ట్ర అభివృద్ధికి తమవంతుగా సహకరించాలని హితవు పలికారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బి వి జి అభిమానులు కూటమి బిజెపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో డ్రైనేజీ తాగునీటీ... సమస్యలు చేపట్టాలి- డివైఎఫ్ఐ

**దేవనకొండ జూన్ 17 సూర్య న్యూస్:** మండలంలోని గ్రామాలలో తాగునీరు డ్రైనేజీ సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లమీద నడిచే పరిస్థితి లేదని



గుంతల మయంగా చిన్న వర్షానికి మడుగుల వలె నీళ్లు నిలచి నడవలేని పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు మురుగునీరు డ్రైనేజీ సమస్యలు గ్రామాల్లో తీవ్రంగా ఉన్నాయని తెలిపారు వెంటనే గ్రామాల్లో ఉన్నటువంటి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే.శ్రీనివాసులు డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మహేంద్ర లు డిమాండ్ చేశారు.శ్రీనివాసులు, మహేంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు డ్రైనేజ్ సమస్య గ్రామాల్లో తీవ్రంగా ఉందని ఉందంటూ గ్రామాల్లో ప్రజలు తిరగలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు అపరిశుభ్రత వలన మలేరియా డెంగీ తదితరు సీజనల్ వ్యాధులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే చాలా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు కావున తాగునీరు డ్రైనేజీ సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మండల సహాయ కార్యదర్శి మహేంద్ర, మురళి, హనుమంతు, చిన్న, రవి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సీతా రాముల వారిని దర్శించుకున్న వేంపల్లి సర్పంచ్

**వేంపల్లె జూన్ 17 సూర్య న్యూస్ :** పట్టణంలోని బొడ్డు రాచన్న వీధిలో నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయం ప్రారంభించి 41 రోజుల సందర్భంగా వేంపల్లె సర్పంచ్ రాచినేని



శ్రీనివాసులు సీతారాముల వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చేతుల మీదుగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొత్తూరు రెడ్డయ్య , శ్రీకాంత్ , కసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి , వైసిపి యువ నాయకులు నాగేష్, బ్రహ్మ , దివాకర్ రెడ్డి , ఆదినారాయణ మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైష్ణవి దేవి ఆలయంలో పంచామృతాభిషేకం

**చౌడేపల్లి జూన్ 17 సూర్య న్యూస్ :** మండలంలోని పుదిపట్ల లో వెలసివున్న స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మంగళవారం సందర్భంగా ఉదయాన్నే పంచామృత అభిషేకం




అనంతరం రంగురంగు పూల అలంకారంలో అమ్మవారి దర్శనాన్ని భక్తులకు అర్చకురాలు శ్రావణి కల్పించారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయదారులు కాటిపేరికి చెందిన అనంత కుమార్, వరలక్ష్మి లు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో ఎన్నికల హామీల అమలు : యార్లగడ్డ

**తల్లికి వందనం పై విష ప్రచారం దారుణం**

**గన్నవరం జూన్ 17సూర్య న్యూస్:** ఎన్నికల హామీలను ప్రాధాన్యత క్రమంలో తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. స్కూళ్లు తెరిచే నాటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూలు బ్యాగులు అందజేయడంతో పాటు తల్లికి వందనం పథకం అమలు చేసి తల్లుల ఖాతాలో నిధులు జమ చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నప్పటికీ వారందరికీ ఈ పథకాన్ని వర్తింపచేసిన ఘనత దేశంలోనే తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఒకటో తరగతి విద్యార్థి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ఈ పథకాన్ని అందిస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకాన్ని అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 8,700 కోట్లు కేటాయించినట్లు యార్లగడ్డ తెలిపారు. 2019 ఎన్నికల్లో ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా అందరికీ అమ్మవొడి పథకాన్ని అందిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికి ఒక విద్యార్థికి ఇస్తూ కేవలం 42 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఈ పథకాన్ని అందించారని, ఈ విధంగా విద్యార్థులను తల్లిదండ్రులు మోసం చేశారని విమర్శించారు.



తల్లికి చెల్లికి గౌరవం ఇవ్వలేని వ్యక్తి తల్లికి వందనం కార్యక్రమం పై అవాకులు చవాకులు పేలటం దారుణమన్నారు. తల్లికి వందనం కార్యక్రమం పై వైసీపీ అధ్యక్షుడితో సహా పేటీఎం బ్యాచ్ చేస్తున్న విష ప్రచారాన్ని యార్లగడ్డ ఖండించారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియక విద్యార్థులు తల్లిదండ్రులు ఎదురు చూస్తూ ఉండేవారని గుర్తుచేశారు. విద్యార్థులకు ఇచ్చే చిక్కీలు కోడిగుడ్లలో సైతం కమిషన్ దండుకున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపచేయటం జగన్మోహన్ రెడ్డికి మింగుడు పడటం లేదన్నారు. గత ప్రభుత్వము కన్నా తమ ప్రభుత్వం సామాజిక పెన్షన్ల రూపంలో ఏడాదికి రూ. 13వేల కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికిరూ. 6,500కోట్లు, మత్స్యకార భరోసా పథకానికి రూ. 150 కోట్లు నిధులు అదనంగా ఇవ్వడంతో పాటు కొత్తగా ఏడాదికి మూడు సిలిండర్లు పథకానికి రూ. 2,600కోట్లు చొప్పున ఏడాదికి 20 వేల కోట్ల రూపాయలు అదనంగా ఇస్తున్నట్లు యార్లగడ్డ గణాంకాలతో సహా వివరించారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.గత ఐదేళ్లు అరాచక పాలనతో అభివృద్ధిలో అట్టడుగు చేరిన రాష్ట్రంలో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతూనే, సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు.

### మత్స్యకారుల బలోపేతమే లక్ష్యంగా....

# కూటమి ప్రభుత్వ కృషి

**డి.ఎఫ్.సి.ఎస్ చైర్మన్ బి.ఎస్. నవీన్ కుమార్**

**బనగానపల్లె జూన్ 17 సూర్య న్యూస్ :** బనగానపల్లె మత్స్య సహకార సంఘంలో కొత్త సభ్యులను చేర్చే ప్రక్రియలో భాగంగా, స్థానిక మత్స్యకారులకు ఐదు రకాల నైపుణ్య పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షలు మత్స్యకారుల సామర్థ్యాన్ని గుర్తించడమే కాక,వారికి అవకాశాలు కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకొని చేపట్టినవని నిర్వాహకులు తెలిపారు.ఈ నైపుణ్య పరీక్షలను త్రీ-మెన్ కమిటీ సమక్షంలో నిర్వహించారు. కమిటీ సభ్యులుగా డి.ఎఫ్.సి.ఎస్ చైర్మన్ బి.ఎస్. నవీన్ కుమార్,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ రవికుమార్,అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ వై.లక్ష్మీనారాయణ వ్యవహరించారు.ఈ సందర్భంగా డి.ఎఫ్.సి.ఎస్ చైర్మన్ బి.ఎస్. నవీన్ కుమార్ మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తోంది.వారి జీవనోపాధి మెరుగుపరచడమే లక్ష్యంగా అన్ని రంగాల్లో మద్దతు అందిస్తోంది.మత్స్యకారులు ఐకమత్యంతో పనిచేస్తూ ఆర్థికంగా బలపడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు పామన్న,శిరోమణి,శివ తదితరులు పాల్గొన్నారు.



### ప్రైవేటు పాఠశాలల దోపిడి

# కనిపించడం లేదా..

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

**మిర్యాలగూడ జూన్ 17 సూర్య న్యూస్ :** మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడి పెద్ద ఎత్తున జరుగుతున్నప్పటికీ కూడా విద్యాశాఖ యంత్రాంగానికి కనిపించడం లేదా అని మిర్యాలగూడలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేస్తున్న బీసీ యువజన సంఘం నాయకులు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడలో విద్య వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతున్నప్పటికీ కూడా ప్రభుత్వ యంత్రాంగం వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు.విద్యా వ్యాపారాన్ని అరికట్టవలసినటువంటి విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారి పేద విద్యార్థులను ఆర్థిక శోభ గురి చేస్తున్నారు.జిల్లా యంత్రాంగం స్పందించి మిర్యాలగూడలో విద్యా వ్యాపారాన్ని అరికట్టకపోతే మాత్రం ప్రభుత్వ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.పేద విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదవలేని దుస్థితి ఈ ప్రభుత్వ యంత్రాంగం తీసుకొచ్చిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి మిర్యాలగూడలో లేకుండా పోయిందని కేవలం విద్యా వ్యాపారం మాత్రమే కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాలలో జరిగే వ్యాపారాన్ని తక్షణమే అరికట్ట పోతే మాత్రం పాఠశాలల ఎదుట ఆందోళనలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అజయ్,గంగాధర్, ఇంద్ర, శంకర్, రమేష్, సైదులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రమాదవశాత్తు ఆటో నుండి జారి పడి

# 108 ఉద్యోగి మృత్యువాత

**సీతారామపురం జూన్ 17 సూర్య న్యూస్ :** ప్రమాదవశాత్తు ఆటో నుండి జారిపడి సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని 108 అంబులెన్స్ ఉద్యోగి మరణించిన ఘటన మంగళ వారం చోటుచేసుకుంది. వివరాల మేరకు సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 108 అంబులెన్స్ లో ఈఎంటిగా పనిచేస్తున్న సీతారామపురంలోని రాజు గారి వీధికి చెందిన ఓంకారం వెంకటనారాయణ రాజు (38) రోజూ మాదిరిగానే రాత్రి డ్యూటీ ముగించుకుని ఉదయాన్నే ఇంటికి వచ్చిన తర్వాత తన సమీప బంధువు అనారోగ్యంతో బాధపడడంతో వైద్య చికిత్సల కోసం ఆటోలో ఉదయగిరి కి వెళ్లే క్రమంలో బసినేనిపల్లి గ్రామం సమీపాన నిద్రమత్తులో ప్రమాదవశాత్తు జారీ పడ్డాడని వెంటనే 108 అంబులెన్స్ లో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయారని వైద్యులు నిర్ధారించారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి ఇద్దరు చిన్న కుమార్తెలు ఉన్నారు. అతని మరణంతో కుటుంబం శోఖ సంద్రంలో మునిగిపోయి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తన ఉద్యోగ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ అందరితో సౌమ్యుడు గా మంచి గుర్తింపు పొందిన వ్యక్తి అకాల మరణం చెందడం అందరిని తీవ్రంగా కలచివేసింది.



# విడవలూరు లో పొలం పిలుస్తుంది

**విడవలూరు జూన్ 17 సూర్య న్యూస్ :** విడవలూరు రైతు సేవా కేంద్రం పరిధిలో మంగళవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వెబ్సైట్లో నుంచి డేటా తీసుకోవడం వలన అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ చాలా మంది రైతులకు ఆటోమేటిక్గా అప్డేట్ కావడం జరిగిందన్నారు. విడవలూరు మండల పరిధిలో 121 మంది రైతులుకు అన్నదాత సుఖీభవ పెండింగ్లో ఉన్నట్లు ఆమె తెలిపారు. పెండింగ్లో ఉన్న రైతులు కు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ల సంప్రదించి పూర్తి చేస్తారని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆమె వరి పొలాలను పరిశీలించి కలుపు నివారణ పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు దేవళ్ళ శ్రీనివాసులురెడ్డి, చెముకుల శ్రీనివాసులు, బెజవాడ గోవర్ధన్ రెడ్డి గ్రామ రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.




# కరపత్రాలు విడుదల

**నిరుద్యోగ భృతి సాధనకై ఉద్యమిద్దాం ఏఐవైఎఫ్:కావలి కోట్రేష్**

**రాయదుర్గం జూన్ 17 సూర్య న్యూస్:** నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్ గా మారకముందే పాలకులారా మేల్కొండి.ఏఐవైఎఫ్ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం. రాయదుర్గం పట్టణం లో ఏఐవైఎఫ్. కరపత్రాలు విడుదల ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్ మాట్లాడుతు మన రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకి రూ. 3 వేలు చొప్పన నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువతకి ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారం చేజిక్కించుకున్నారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ భృతి ఊసే ఎత్తని పరిస్థితి వుంది. నిరుద్యోగ భృతి వస్తే పోటీ పరీక్షలకు శిక్షణ పొందుదామని నిరుద్యోగ భృతి ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులను నట్టేటముంచారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' ప్రకారం 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందని, రాష్ట్రంలో 18 నుండి 50సం ల మద్య వయస్సు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షల మందిఉన్నారని ప్రభుత్వగణాంకాలు తెలియజేస్తున్నాయి. వీరిలో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.74 లక్షల మంది ఏ పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలపడం గమనార్హం.నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు పోరాడితేనే భవిత అని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి ఏఐవైఎఫ్ పిలుపునిస్తున్నది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో యువతకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. నిరుద్యోగ భృతి నెలకు 3000 ఇవ్వాలి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖాలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేసి అమరావతిని ఫ్రిజోన్ ప్రకటించి 26 జిల్లాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కోసం. నిరుద్యోగ అర్జీ స్వీకరణ కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ నాయకులు నాగయ్య, శంకర్, దినకర్, జునైద్, రమేష్, షోయాబ్ తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు అండగా...

# కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట జూన్17 సూర్య న్యూస్ :** విద్యార్థులకు ఎల్లవేళలా సహాయ సహకారాలందించడానికి కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మందికి వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మేలు రకం సన్నబియ్యంతో తయారుచేసిన భోజనాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈనెల 21వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకుని విజయవంతం చేద్దామని అన్నారు. ఎండోమెంట్ భూముల సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని,నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తాతయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,,పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ,షేక్ ఖాసిం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్ గొట్టే నాగరాజు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లెల కొండయ్య,ముండ్లపాటి ప్రసాద్ ,వత్సవాయి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టూరి రమేష్, నరమనేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### మరమ్మత్తులు చేస్తున్న వసతి గృహాలను తనిఖీ చేసిన యస్.ఈ

**చౌడేపల్లి జూన్ 17 సూర్య న్యూస్ :** మండలంలోని పాత భవనములు మరమత్తులు చేస్తున్నట్లు వంటి,వసతి గృహాలను గ్రామీణ నీటి పారుదల శాఖ యస్.ఈ,మండల ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ తనిఖీ చేశారు మండల కేంద్రం లో గల బాలికల,బాలురు ఎస్సీ వసతి గృహాల్లో, బిసి వసతి గృహాల్లో ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు,బాలికల వసతి గృహంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.మరుగుదొడ్లు,వంటగది తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు, పారిశుద్ధ చర్యలు పాటించాలన్నారు.పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ల కు సూచించారు. అనంతరం వసతి గృహాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమశేఖర్ శ్రీనివాస్ ఏఈఈ లు సురేష్ రెడ్డి చందన,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**రెంటచింతల జూన్ 17 సూర్య న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రెండుచింతల మండల భాజపా పార్టీ అధ్యక్షులు బోయ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం నాడు భాజపా రాష్ట్ర అధ్యక్షరాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు పలనాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ సూచనల మేరకు రెంటచింతల పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల నందు పర్యావరణ పరిరక్షణ కార్యకమాన్ని మండల అధ్యక్షులు నాగిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం పై ప్రతి ఒక్కరు అవగాహనా పొంది, వాటిని పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మాచర్ల నియోజకవర్గ భాజపా సీనియర్ నాయకులు పోకూరి కాశీపతి ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ 11 సంవత్సరాల పరిపాలన మరియు వికాశిత భారతదేశపు అమృతకాలం సేవా సుపరిపాలన, అదేవిధంగా యోగా చెయ్యడం వల్ల కలిగే మనశాంతి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు మట్టారెడ్డి, కోశాధికారి కొత్త రాజేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు సురేష్ బాబు, పెనుగొండ కుమార్, షేక్ చినీ హుస్సేన్, స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్, సింహాద్రి, స్కూల్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



### స్విమ్మింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన

# మణుగూరు విద్యార్థి

**ఘనంగా సత్కరించిన శ్రీభార్గవ, మైత్రి షోరూమ్స్ నిర్వాహకులు**

**మణుగూరు జూన్ 17 సూర్య న్యూస్:** హైదరాబాద్ లో జరిగిన అండర్ 14 స్విమ్మింగ్ పోటీలో మణుగూరుకు చెందిన పాలది వివేక్ ను మంగళవారం శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ విజయ భాస్కర్ రెడ్డి, మైత్రి హెూండా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మెమోంటో అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం నెల రోజులలో కోచ్ లు పాండురంగరావు, సందీప్ ఆధ్వర్యంలో మెడల్స్ సాధించటం మణుగూరు కు చాలా గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో నేతాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సామా శ్రీనివాస రెడ్డి, రామ్మూర్తి, వడ్డాణం రమేష్, ఆలేటి అశోక్ రెడ్డి, రెడ్డెమ్ శంకర్ రెడ్డి, రమేష్, కోటేశ్వరి, క్రాంతి షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

### రైతు కూలీ సమస్యల పరిష్కారం కోసం....

# జూన్ 23న నంద్యాల కలెక్టరేట్ దగ్గర ధర్నాను జయప్రదం చేయండి

**నందికొట్కూరు జూన్ 17 సూర్య న్యూస్:** నందికొట్కూరులోని రైతు కూలీల సమస్యల పరిష్కారం కొరకై అఖిల భారత రైతు కూలీ సంఘం ఎఐకెయంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూన్ 16 నుండి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు. ధర్నాలు నిర్వహించాలన్న కరపత్రాలను స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.నరసింహులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతుల కష్టాలు తీరడం లేదు రైతులు ఏ పంట పండించిన గిట్టుబాటు ధర కల్పించలేదు రైతుల అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులకు కనీసం మద్దతు ధర కంటే 300 తక్కువగా చెల్లించిందని రైతులు వాపోతున్నారన్నారు,ప్రతి సంవత్సరం రైతుకు ప్రారంభ పెట్టుబడి కింద 20,000 ఇస్తామన్నారు నేటికి అమలు చేయలేదు.ఇన్ ఫుట్ సబ్సిడీలు చెల్లించలేదు.ఉచిత బీమా పథకాన్ని ఎత్తివేశారు ఖరీఫ్ సీజన్లో విత్తనాలు .ఎరువులు పురుగుమందులు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నేటికీ చర్యలు తీసుకోలేదు. కల్తీ విత్తనాలు.కల్తీ ఎరువులు .కల్తీ పురుగుల మందులను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.రైతుల పంటలకు ధర లభించడం కోసం 3000 కోట్ల ధరల స్త్రీ రీ కరణ నిధిని ఏర్పాటు చేస్తామన్నా మాట గాలికి ఎగిరిపోయింది.రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులున్నారు వారికి గుర్తింపు కార్డులు రుణ అర్వత కార్డులు ఇస్తామన్న హామీ నీటి మూటగానే మిగిలిపోయింది అన్నారు.ఎటువంటి హామీ లేకుండా కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని ఆర్బిఐ సూచించిన ఏ బ్యాంకు కూడా రైతులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 2025-26 ఖరీఫ్ సీజన్ కు 14 రకాల పంటలకు మద్దతులను ప్రకటించింది గత సంవత్సరం కంటే వరి ధాన్యంపై ఎం ఎస్ పి ని క్వింటాలకు మూడు శాతం తృణధాన్యాలపై 5. 9 శాతం నూనె గింజల పై 9% పెంచారు ఎరువులు పురుగుమందుల ధరలు పెరిగి ఉత్పత్తి ఖర్చులు రెట్టింపు అవుతున్న మద్దతు ధరలు పెరగకపోవడం కేంద్ర ప్రభుత్వం పక్షపాతానికి నిదర్శనం.ధరలను నిర్ణయించేటప్పుడు స్వామినాథం కమిషన్ సిఫారసులను ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీల కు కూలి రేట్లు పెంచాలి.2005లో కేంద్ర ప్రభుత్వం మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది ప్రపంచ బ్యాంకు సూచన మేరకు గత దశాబ్దా కాలంగా కేంద్ర ప్రభుత్వం నిధుల్లో కోత విధిస్తు దన్నారు. కావున వారికి 200 రోజులు పని కల్పించాలి రోజు 600 రూపాయలు చెల్లించాలన్నారు.అదేవిధంగా పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాల న్నారు.రైతు కూలీల సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 23న నంద్యాల కలెక్టరేట్ దగ్గర జరుగు ధర్నా కు రైతులు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్,ఎఐకెయంఎస్ జిల్లా కోశాధికారి ఎన్.రమణయ్య శెట్టి,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పి.మజీద్ మియా,ఎఐకెయంఎస్ జిల్లా నాయకులు ఎల్లనాయుడు,పుల్లన్న,శివ తదితరులు పాల్గొన్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ముదినేపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ లో పోటా పోటీగా

# తలపడుతున్న క్రికెట్ జట్లు

**రైల్వే కోడూరు జూన్ 17 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం ముదినేపల్లి గ్రామంలో ముదినేపల్లి యువత క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పోటాపోటీగా పాల్గొన్న జట్ల మధ్య హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్లు జరుగుతున్నాయి. ఈ మ్యాచ్లను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. మూడవరోజు జరిగిన క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి యువజన కార్యదర్శి చిన్నరెడ్డి గోవర్ధన్ రెడ్డి హాజరై ఆటగాళ్లతో కరచాలనం చేసి ఆటగాళ్లకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. సుమారు 30 టీములతో ఈ టోర్నమెంట్ నిర్వహించామని నిర్వాహకులు కర్రతోటి పవన్ కళ్యాణ్ తెలిపారు. మంగళవారం తిమ్మిశెట్టిపల్లి జట్టుతో ప్రేమ్ జట్టు తలపడగా ప్రేమ్ జట్టు గెలుపొందడం జరిగింది. మధ్యాహ్నం జరిగిన రంగంపల్లి జట్టు మరియు రాజంపేట సుబ్బు జట్టు తలపడగా రాజంపేట సుబ్బు జట్టు గెలుపొందడం జరిగిందని కర్రతోటి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన క్రికెట్ జట్టుకు మొదటి నగదు బహుమతిగా 30 వేల రూపాయలు, రన్నరప్ జట్టుకు 15వేల రూపాయలు నగదు బహుమతి తో పాటు ఇరు జట్లకు ట్రోఫీలు అందజేస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఓకే అతిథిగా ఎస్ఐ మహేష్ నాయుడు రమణ, మనోహర్, శేఖర్, నంద, చంద్ర పాల్గొన్నారు.



## యోగ చేయడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుంది

**నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి**

**మంత్రాలయం జూన్ 17 సూర్య న్యూస్ :** ఈ నెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని,ప్రజల్లో యోగపై అవగాహన పెంచేందుకు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మంగళవారం ఉదయం తన స్వగృహంలో యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "యోగ" చేయడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుంది. యోగా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా దినసరి ఒత్తిడిని తగ్గించడంలో యోగా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది అని పేర్కొన్నారు.



## దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో...

## 60 మంది దివ్యాంగులకు రోబోటెక్స్ పంపిణీ

**కొవ్వూరు /తాళ్ళపూడి జూన్ 17 సూర్య న్యూస్ :** విజయవాడ, మంగళగిరి రోటరీ క్లబ్ వారి సహాయముతో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన మరియు ఇతర ప్రాంతాలకు చెందిన 60 మంది దివ్యాంగులను రాజమండ్రి నుండి మంగళగిరి వరకు తొమ్మిదో తారీఖున మెజర్మెంట్ కు ఒకసారి 13వ తారీఖున కృత్రిమ అవయవాలు తీసుకొనడానికి మరొకసారి వెళ్లి రావడం జరిగింది. ఈ రెండు సార్లు ప్రయాణానికి %ూ. ా. ా% జోడాల వెంకట్ మరియు బాబు అన్న,ప్రవీణ్ అన్న ఆధ్వర్యంలో పలువురు దాతలు ఆర్థిక సహాయం అందించారు నేరేడు మల్లి ఈశ్వర్ 10వేలు, బాబు అన్న ప్రవీణ్ అన్న నాగరాజు 17వేలు, డాక్టర్ భాను ప్రసాద్ 7,500 రూపాయలు, డాక్టర్ మూర్తి 7 వేలు, డాక్టర్ అశోక్ 3వేలు, మంగళగిరి రోటరీ క్లబ్ వారు 6వేలు, టీచర్ మోహన్ 2వేలు, తదితరులు ఆర్థిక సహాయం అందించారు. దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి నాగరాజు, ప్రభాస్ లు దిగ సహాయం అందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు కృత్రిమ కాళ్లు కావలసిన దివ్యాంగులు 9391089381 కాల్ చేసి సంప్రదించినట్లయితే వారికి ఉచితంగా అందిస్తామని తెలియజేశారు.



## మంగంపేట సమస్యలను

# పరిష్కరించండి

- గ్రీవెన్స్ లో విన్నవించిన తల్లం భరత్ కుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు జూన్ 17 సూర్య న్యూస్:** జిల్లా లోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీకి సంబంధించిన సమస్యల మీద ఆర్ అండ్ ఆర్ సెంటర్ల నందు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు గతంలో రేషన్ బియ్యం కాపుపల్లి నందు పంపిణీ చేసేవారు మరియు అగ్రహారం నందు పంపిణీ చేసేవారు అదేవిధంగా పంపిణీ చేయాలని మరియు డేంజర్ జోన్ గ్రామాలుగా విభజించబడిన అగ్రహారం ప్రస్తుతం రేషన్ పంపిణీ చేసే స్థలం నుంచి అగ్రహారానికి నాలుగు కిలోమీటర్ల దూరం మరియు హరిజనవాడ, అరుంధతివాడ కాపుపల్లికి రెండు కిలోమీటర్ల దూరం ఉన్నందువలన గతంలో ఏ విధంగా ఆ గ్రామాల్లో రేషన్ షాపు పంపిణీ చేస్తా ఉన్నారు అదేవిధంగా చేయవలసిందిగా సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన డి ఆర్ సి సి, మరియు రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసులు, కవులూరి శివకృష్ణారెడ్డి, రాజా ,సుబ్రమణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై స్పందించిన వేంపల్లె జడ్పీటీసీ

**వేంపల్లె జూన్ 17 సూర్య న్యూస్ :** ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తానని వేంపల్లి జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రజలు ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఆయన వెంటనే వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం నిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ , వైసీపీ నాయకులు మణి గోపాల్ రెడ్డి , మోహన్ పవార్ తదితరులు ఉన్నారు.



# పేదింటి తల్లుల ఆత్మగౌరవం తల్లికి వందనం

**సైకో పాలనలో రాష్ట్రం సర్వనాశనం..!....సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం..!**

**తల్లుల ఖాతాలో రూ.10 వేల 91 కోట్ల నగదు జమ...ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**పల్నాడు /వెల్దుర్తి జూన్ 17సూర్య న్యూస్ :** పేదింటి తల్లుల ఆత్మగౌరవం "తల్లికి వందనం" పథకమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి, బడులు తెరిచే సమయానికి సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన తల్లికి వందనం పథకం అమలు చేసి, నగదును తల్లుల ఖాతాలలో జమ చేశామని ఆయన చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం కన్నా రెట్టింపు మిన్నగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామని ధీమా వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పాలనలో 42 లక్షల 61 వేల 965 మంది విద్యార్థులకు అమ్మఒడి కింద రూ. 5 వేల 540 కోట్లు ఖర్చు చేస్తే.. , కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ద్వారా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు రూ. 10 వేల 91 కోట్ల నగదు ఖర్చు చేశామని వివరించారు. దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు అధనంగా అందించామని ఆయన చెప్పారు. అలానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, మత్స్యకారుల అందించే భృతి, అన్నదాత సుఖీభవ వంటి వాటికి గత ప్రభుత్వంతో పొల్చుకుంటే రెట్టింపు నిధులు ఖర్చు చేస్తున్నామని నిధుల లెక్కలను మీడియా వివరించారు. కూటమి ప్రభుత్వం లో అమలు అవుతున్న పథకాలపై వైసీపీ నాయకులకు దమ్ముంటే చర్చకు సిద్ధమా అని జూలకంటి సవాలు విసిరారు.

**తల్లిని గౌరవించలేని మానసిన దౌర్భాగ్యుడు జగన్ ..!**

తల్లి విజయమ్మను గౌరవించలేని మానసిక దౌర్భాగ్యుడు జగన్ .. తల్లికి వందనం పథకాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. తల్లి,చెల్లిని పక్కరాష్ట్రాలకు తరిమి, రాజధాని ప్రాంతంలో



ఉంటున్న జగన్ .., అమరావతిని వేశ్యా రాజధాని అని వ్యాఖ్యలు చేయించడం తన సైకోయిజానికి నిదర్శనమన్నారు. బులుగు మీడియాను అడ్డంపెట్టుకున్న గాలి పార్టీ.. కూటమి ప్రభుత్వంపై నిత్యం అబద్దాలను వండివారుస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వంటి అనేక అంశాల్లో ఎక్కడా రాజీపడకుండా విద్యార్థులకు అందజేస్తున్నామని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వం జగన్ రెడ్డి చిక్కిల నుంచి ట్యాబుల వరకు చేసిన స్కాం లు ప్రజలకు తెలుసన్నారు. దోపిడికి కాదేది అనర్హం అన్నట్లు వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలిందన్నారు. ఇద్దరి బిడ్డలకు అమ్మఒడి ఇస్తానని చెప్పి.. ఒక్కరితో సరిపెట్టుకుని.. నేడు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం వర్తింపజేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు.

**కుట్రలు ఎన్ని చేసినా పథకాలు ఆగవు..!** రాజకీయ కుట్రలు ఎన్ని చేసినా.. ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలపై ఇచ్చిన హామీలు ఆగవని ఎమ్మెల్యే జూలకంటి భరోసా ఇచ్చారు. తల్లికి వందనం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి.., కూటమి ప్రభుత్వం సత్తా ఏంటో వైసీపీకి తెలిసొచ్చేలా చేసిందని ఆయన అన్నారు. రూ.2 వేల మంత్రి లోకేష్ జేబుల్లోకి వెళ్లాయని విమర్శిస్తున్న వైసీపీ వాళ్లకి..,గతంలో అమ్మఒడి పథకంలో కట్ చేసిన రూ.2 వేలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. పాఠశాల అభివృద్ధికి నిధుల కింద నగదును మినహాయించి నగదును పాఠశాల ఖాతాలో జమ చేయడం జరుగుతోందన్నారు. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలెండర్లను ఇప్పటికే అందిస్తున్నామని., అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో కూడా అమలు సిద్దంగా ఉందన్నారు. అలానే మహిళలకు ఉచిత బస్ ప్రమాణం ఆగష్టు 15 నుంచి అమలుకానున్నదని ధీమా వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతిఇంటికి శుద్ధ జలాల పంపిణీ కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్నాడుకు వైయస్ జగన్ రావడం ఖాయం

**జగన్ అంటే జనం.. జనం అంటేనే జగన్**

**కుట్ర ప్రకారమే వైయస్ జగన్ పర్యటన అడ్డుకునే ప్రయత్నం..!**

**పల్నాడు బ్యూరో జూన్ 17 సూర్య న్యూస్ :** పోలీసుల వేధింపులు భరించలేకే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని, ఆయన కుటుంబానికి భరోసా ఇవ్వడానికి



తమ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డి బుధవారం కచ్చితంగా పల్నాడుకు వస్తారని వైయస్ఆర్‌సీపీ నేతలు విడదల రజిని, కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం నాడు స్పష్టం చేశారు. మంగళవారం వైయస్ జగన్ రెంటపాళ్ల పర్యటన అనుమతి కోసం నరసరావుపేటలో పల్నాడు జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం వారు మీడియా సమావేశం నిర్వహించారు. జగన్ అంటే జనం.. జనం అంటేనే జగన్ అని, ఆయన వస్తున్నారంటే జనం ఆగరు. కానీ, వైయస్ జగన్ వస్తున్నారని పోలీసులు రకరకాలుగా వేదిస్తున్నారని, వైయస్ జగన్ పర్యటనను విఫలం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. అయినా వైయస్ జగన్ రేపు పల్నాడుకు రావడం ఖాయం. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పర్యటించడం ఖాయం" అని వైయస్ఆర్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.



**జగన్ అంటే కూటమి నేతలకు ఎందుకంత భయం: మాజీ మంత్రి విడదల రజిని**

కుట్ర ప్రకారమే వైయస్ జగన్ పర్యటన అడ్డుకునే ప్రయత్నం జరుగుతుందని, చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలా ఎప్పుడైనా అడ్డుకున్నామా? అని మాజీ మంత్రి విడదల రజిని ప్రశ్నించారు.. మరి వైయస్ జగన్ పర్యటన అంటే కూటమి ఎందుకు భయపడుతోంది?. నాగమల్లేశ్వరావును టీడీపీ నేతలు, పోలీసులు వేధించారని, అది భరించలేకే ఆయన సూసైడ్ చేసుకున్నారు అని అన్నారు. కూటమి సర్కార్ వచ్చాక రాష్ట్రంలో అరాచకాలు పెరిగాయని, ఈ అరాచక పాలన తట్టుకోలేకనే జనం రోడ్డెక్కుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా వైయస్ జగన్ పర్యటించడం ఖాయం అని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు.

## యోగాతోనే ఆరోగ్యం పదిలం

**ప్రభుత్వ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలి**

**ప్రతి అధికారి విధివిధానములో మార్పు రావాలి**

**స్పెషల్ అధికారి వినుకొండ వెంకట రంగనాథ్ బాబు**

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 17 సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరూ రోజు యోగ చేయడంతో ఆరోగ్యం పదిలం అని మండల స్పెషల్ అధికారి వినుకొండ వెంకట రంగనాథ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో అల్లా ప్రకాష్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్పెషల్ అధికారి వినుకొండ వెంకట రంగనాథ్ బాబు మాట్లాడుతూ ప్రతి అధికారి ఉద్యోగ విధివిధానాల్లో మార్పు రావాలన్నారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే ప్రభుత్వ సర్వేలను ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తిచేసి మండలం ను మొదటి స్థానంలో నిలపాలని కోరారు. అనంతరం మండలంలోని గ్రామాల్లో వైద్యం, త్రాగునీరు, విద్య, తదితర ముఖ్య అంశాలపై శాఖల అధికారులతో చర్చించారు. సమస్య రాకుండా అధికారులు గ్రామాల్లో ముందస్తు చర్యలు తీసుకున్నప్పుడు సమస్యలు పునరావృతం కావన్నారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగ కార్యక్రమాన్ని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కూడా ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య అధికారులు మొబైల్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో స్పెషల్ అధికారి మాట్లాడుతూ అభివృద్ధి చేయడమే తమ యొక్క లక్ష్యం అని అందరి లక్ష్యమని తెలియజేశారు. దీంతో పాత్రికేయులు మాట్లాడుతూ చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి సమయంలో వైద్యులు సరిగా ఉండటం లేదని రాత్రి సమయాల్లో గర్భవతులు చాలా అవస్థలు ఎదుర్కొంటున్నారని స్పెషల్ అధికారి దృష్టికి తీసుకురాగా కచ్చితంగా ఆసుపత్రిని తనిఖీ చేసి రాత్రి సమయంలో డాక్టర్ ఉండేవిధంగా సిబ్బంది ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, సూపరెంటెంట్ శ్రీనివాసులు, ఇన్చార్జి యుఓపిఆర్డి బాలన్న,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఆస్పరషన్ బ్లాకు మండల కోఆర్డినేటర్ నరసింహ,పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్, నరేంద్ర, సిసింద్రీ, నరసింహులు, ప్రమీల, నాయక్, తో పాటు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.





# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి అండగా ఉంటాం

## కుటుంబానికి రూ.50 లక్షల చెక్కు అందజేసిన మంత్రి సవితమ్మ

**గోరంట్ల జూన్ 17 సూర్య న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి యస్.సవితమ్మ అన్నారు. ఆపరేషన్ సింధూర్ యుద్దంలో వీర మరణం పొందిన గోరంట్ల మండలం కల్లితాండా గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని గౌరవిస్తూ, వారి కుటుంబసభ్యులకు మంగళవారం మంత్రి రూ.50 లక్షల ఆర్థిక సాయం, 5 ఎకరాల పొలం, గోరంట్ల లే అవుట్ నందు 6 సెంట్ల ఇంటి స్థలాన్ని ప్రభుత్వం తరపున అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి యస్. సవితమ్మ మాట్లాడుతూ..జవాన్ స్మారకార్థం రూ.14 లక్షల వ్యయంతో సమాధిని నిర్మించడమే కాకుండా, ఇంటి నుండి సమాధి వరకు సీసీ రోడ్ ను నిర్మించడానికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు వీర జవాన్ స్వగ్రామమైన కల్లి తాండాకు ఆయన



పేరు పెట్టడానికి చర్యలు చేపట్టామన్నారు. అలాగే మురళి నాయక్ విగ్రహం ఏర్పాటుకు పనులను కూడా త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. జవాన్ మురళి నాయక్ ప్రాణత్యాగం ఈ ప్రాంతానికి, జిల్లా, రాష్ట్రానికే కాక దేశానికే గర్వకారణం అన్నారు. వారి తల్లిదండ్రులకు మంత్రి కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం తరపున ప్రకటించిన హామీను నెరవేర్చామన్నారు. అనంతరం జవాన్ మురళి నాయక్ సమాధి వద్దకు వెళ్లి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, జిల్లా సైనిక్ సంక్షేమధికారి తిమ్మప్ప, డీఐపీఆర్వో వేణుగోపాల్ రెడ్డి గోరంట్ల టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, ఉత్తమ రెడ్డి, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నరేష్, పచ్చ అశోక్,గిరిధర్ గౌడ్, అజంతుల్లా, కురుమాల జయరాం, బీరే వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ విభాగ కమిటీలలో...
# వేంపల్లె వాసులకు చోటు

**వేంపల్లె జూన్ 17సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ విభాగ కమిటీ లలో వేంపల్లె వాసులకు చోటు



లభించింది. వైయస్సార్ సీపి జిల్లా అనుబంధ మహిళా విభాగం లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా వేంపల్లె కు చెందిన మానవత మండల కోశాధికారి తిరుమల శెట్టి శ్రీకళ ఎన్నికయ్యారు. వైసీపీ అనుబంధ రైతు విభాగం కమిటీ లో జిల్లా ఉపాధ్యక్షులు గా తాటిమాకుల పల్లె గ్రామానికి చెందిన ఆర్ ఎల్ వి ప్రసాద్ రెడ్డి , వైసిపి జిల్లా పంచాయతీ రాజ్ విభాగం కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కుమ్మరాంపల్లి సర్పంచ్ పొదిలిదాసు మునేష్ , వైసీపీ బీసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా తాళ్లపల్లె గ్రామానికి చెందిన కొట్లూరు. సుదర్శన్ , జిల్లా అనుబంధ రైతు విభాగం కమిటీ లో జిల్లా కార్యదర్శి గా వేంపల్లె మండలానికి చెందిన మస్తాన్ రెడ్డి ,జిల్లా ఎస్సీ విభాగం కమిటీ కార్యదర్శి గా మారుతీ నగర్ కు చెందిన పెద్దింటి వెంకటయ్య , జిల్లా యువజన విభాగ కమిటీ ఉపాధ్యక్షునిగా చింతలమడుగుపల్లె గ్రామానికి చెందిన పఠాన్ రహంతుల్లా ఖాన్ లు ఎన్నికయ్యారు. వీరు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి కి , మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్టులందరూ నా కుటుంబ సభ్యులే డిడి సదారావు

**నెల్లూరు జూన్ 17 సూర్య న్యూస్ :** జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా అయ్య అండ్ పిఆర్ డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేసి నెల్లూరు జిల్లాలో వీడుతున్న సందర్భంగా డిప్యూటీ





డైరెక్టర్ కె సదారావును ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏపీడబ్ల్యుజే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా, మరియు సామ్నా నాయకులు తదితర జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిడి సదారావు మాట్లాడుతూ తాను గత రెండు సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలో అన్ని విధాలుగా పాత్రికేయులకు ప్రభుత్వ అధికారులకు నాయకులకు మంచి సేవలు అందించాలని ఏదైనా సమస్య ఉందని తన దృష్టికి తీసుకువచ్చినప్పుడు అన్ని కూడా పరిష్కరించానని పెద్ద బతుకులతో పాటు స్థానిక పత్రికలకు కూడా ప్రకటనలు విషయంలోను సహకరించానని జర్నలిస్టులందరూ తన కుటుంబ సభ్యులేనని ఎక్కడికి వెళ్లినా నెల్లూరు జిల్లా జర్నలిస్టులను గుర్తుపెట్టుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ జయప్రకాష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రమేష్, ఏపీయూడబ్ల్యూజే నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు దయాశంకర్, నాగరాజు, కోశాధికారి హనోక్,కార్యవర్గ సభ్యులు ప్రతాప్, సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి ఎనోష్ మస్తాన్, కోశాధికారి సునీల్, సీనియర్ పాత్రికేయులు సుబ్బయ్య,సుధాకర్,సరస్వతి,మణి, ధనలక్ష్మి,ప్రభావతి పెంచలయ్య తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేసిన
# జనసేన నాయకులు మారచూ గురుబాబు

**జనసేన పార్టీ కుటుంబాలకు అండగా నిలిచిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపిన జనసైనికులు**






**నంద్యాల జూన్ 17 సూర్య న్యూస్ :** నంద్యాల నియోజకవర్గం మహానందీశ్వర స్వామి టెంపుల్ స్ట్రీట్ 4 వ వార్డ్ లోజనసైనికులకు క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మారచూ గురుబాబు మాట్లాడుతూ జనసేన నాయకుల, జనసైనికుల, వీర మహిళల కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన “5 లక్షల రూ జీవిత భీమా” మరియు “50 వేల రూ ప్రమాద భీమా” కి సంబంధించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఐడి కార్డులు మరియు ప్రశంసా పత్రం క్రియాశీలక సభ్యులకు కేంద్ర కార్యాలయం సూచనలు మేరకు 100 మందికి పైగా క్రియాశీలక సభ్యత్వాల కిట్లు పంపిణీ చేశామని,పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారి భద్రతా, భవితవ్యం ఈ మెంబర్షిప్ ద్వారా పార్టీ వారికి భరోసానిస్తుందన్నారు. ముఖ్యంగా ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతి జనసేన కుటుంబ సభ్యునికి భరోసాగా ఉన్న కొణిదెల పవన్ కళ్యాణ్ కి జనసైనికులు అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గండి ఆంజనేయ స్వామి ని దర్శించుకున్న...
# కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. హరికిషోర్ బాబు

**వేంపల్లె జూన్ 17 సూర్య న్యూస్ :** రాయలసీమ లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలోని ఆంజనేయ స్వామి ని కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు దొంతుల హరికిషోర్ బాబు




మంగళవారం దర్శించుకున్నారు. ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. వీరికి గండి ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గండిక్షేత్రం ఆలయ చరిత్ర గురించి ఆయనకు వివరించారు. గండి ఆంజనేయ స్వామి ని దర్శించుకున్న వారిలో ఫిలిమ్స్ సెన్సార్ బోర్డు మాజీ సభ్యుడు మురళి, మాగిశెట్టి శ్రీనివాసులు, శనగల కిషోర్, నారాయణ, పులివెందుల జనసేన నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ ఉన్నారు. అనంతరం హరికిషోర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాపునాడు సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

# టోర్నమెంట్ రాసిన ప్రారంభించిన టిడిపి సీనియర్ నేత జమీర్ అక్బర్ బాషా

**రైల్వే కోడూరు జూన్ 17 సూర్యన్యూస్:** ఓబులవారిపల్లి క్రీడల్లో ఉత్సాహంగా రాణించాలని జమీర్ అక్బర్ బాషా యువతకు యువతకు పిలుపునిచ్చారు ఓబులవారిపల్లి పంచాయతీ ముదినేపల్లి గ్రామంలో యువకులు ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ను లోని యువత ఆకాంక్ష మేరకు టిడిపి ఓబులవారిపల్లి మండలం ముస్లింమైనార్టీ నాయకులు జమీర్ అక్బర్ బాషా హాజరై ట్రాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు యువకులలో క్రీడా స్ఫూర్తి నింపేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అక్బర్ తెలిపారు అక్బర్ బాషా మాట్లాడుతూ క్రీడలో గెలుపొందిన క్రికెట్ జట్టుకి 30 వేల రూపాయలు బహుమతి ద్వితీయ స్థాయిలో గెలుపొందిన వారికి 15 వేల రూపాయలు బహుమతి మెమెంటో నిర్ణయించడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో క్రికెట్ తో పాటు పలుసేవా కార్యక్రమాలకు తన వంతు



సహాయ సహకారాలు అందిస్తానని జమీర్ అక్బర్ బాషా ఈ సందర్భంగా తెలిపారు టిడిపి ఆవిర్భావం నుండి ఒకే పార్టీ ఒకే నాయకున్ని నమ్ముకుని రాజకీయాల్లో కొనసాగుతున్నట్లు అక్బర్ బాషా తెలిపారు రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలంలో యువత క్రీడలతోపాటు రాజకీయాల్లో రాణించాలని అక్బర్ బాషా యువతకు పిలుపునిచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పార్టీ కార్యకలాపాలు చురుగ్గా పాల్గొంటూ టిడిపి బలోపేతానికి కృషి చేస్తానని అక్బర్ బాషా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మంత్రి నారా లోకేష్ సహకారంతో కూటమి ప్రభుత్వ పాలనలో ఓబులవారిపల్లి పంచాయతీ గ్రామాలలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపానంద రెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ రాజంపేట పార్లమెంట్ సీనియర్ నేత బత్యాల చెంగల్ రాయుడు,సహకారంతో మౌలిక వసతుల కల్పన సదుపాయానికి కృషి చేస్తానని అక్బర్ బాషా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి పలువురు టిడిపి నేతలు గ్రామ యువత పాల్గొన్నారు.

# చెరువు మట్టి అక్రమ రవాణా..!

**అంతా మా ఇష్టం మమ్మల్ని ఎవరు ఆపేది..?**

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 17సూర్య న్యూస్ :** జిల్లా లోని నందిగామ మండల పరిధిలోని సోమవారం చెరువు నుంచి అక్రమంగా మట్టిని అక్రమంగా ప్రొక్లైన్ పెట్టి తరలిస్తున్న




ట్రాక్టర్లను చెరువు మట్టి అక్రమ రవాణా ఆపేదెవరో చూద్దాం. అంటున్నారు మాఫియా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గోరంత అనుమతి పొంది కొండంత తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. నందిగామ మండల పరిధిలోని సోమవారం గ్రామ చెరువు నుండి గత నెలలుగా చెరువు మట్టి తరలింపుకు కొందరు వ్యాపారులు అనుమతి తీసుకున్నామని చెప్పి ఎలాంటి అనుమతి లేకుండా ఓ గ్రామ నాయకుడు వేలాది ట్రాక్టర్ల ట్రిప్పులు తోలి జేబులు నింపుకుంటుంటే అధికారుల కండ్లకు మాత్రం కానరావడం లేదు. ప్రతిరోజు పగలు, రాత్రి తేడా లేకుండా చెరువు మట్టిని వేలాది ట్రిప్పుల ట్రాక్టర్లు తరలించినట్లు స్థానికుల ఆరోపిస్తున్నారు. దీని పట్ల పట్ల అధికారుల నిర్లక్ష్యం అర్థమవుతుంది. ఇరిగేషన్ అధికారుల తీరు ఎలా ఉంది అంటే మాకు మామూలు ముడితే చాలు ఎన్ని ట్రిప్పులైనా ఎంతైనా ఎప్పుడైనా తరలించుకోవచ్చు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు చెరువుల వైపు కన్నెత్తి చూడడం లేదు మట్టి మాఫియా ఏది చెపితే వాటికే అధికారులు తలాడిస్తున్నట్టు తెలుస్తుంది. మట్టి మాఫియా కనుసైగల్లో ఇరిగేషన్ అధికారులు నడుచుకుంటుంటే ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. చెరువులో మట్టి తరలింపు పారదర్శకంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచించిన మార్గదర్శకాలను తుంగలో తొక్కుతూ మట్టి మాఫియా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. చర్యలు తీసుకోవలసిన మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం వారికి ఎంత మేరకు మామూలు ముట్టాయో తెలిపేందుకు నిదర్శనం అంటున్నారు ప్రజలు ఇకనైనా అధికారులు నిద్రలేచి మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కును పంపిణీ

**నంద్యాల జూన్ 17 సూర్య న్యూస్ :** పట్టణంలోని 38వ వార్డు లో నివాసం ఉండే తిరుపాల్ నాయక్ కుమారుడి ఈశ్వర్ నాయక్ కు కొన్ని రోజుల క్రితం ఇంటి పైన




నిలబడి ఉండగా 33 కెవి కరెంటు వైర్లు షాక్ కొట్టడం వలన ఈశ్వర్ నాయక్ అక్కడికక్కడే మిద్దె మీద పడిపోవడం జరిగినది వెంటనే నంద్యాల గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లగా అక్కడ హాస్పిటల్ వారు కర్నూలు హాస్పిటల్కు తీసుకొని వెళ్ళమని చెప్పగా ఈ విషయం 38వ వార్డు ఇన్చార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డికి తెలియపరచగా వెంటనే స్పందించిన హాస్పిటల్ దగ్గరకు వెళ్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ కి విషయం తెలియపరచగా వెంటనే స్పందించి ఫిరోజ్ కర్నూల్ హాస్పిటల్ కు ఫోన్ చేసి అక్కడ వైద్యం వెంటనే జరిగేటట్లు చేపించి ఈశ్వర్ నాయక్ ప్రాణాలు కాపాడిన ఎండి ఫిరోజ్ కి మేము రుణపడి ఉంటాము పిలిస్తే పలికే నాయకుడు వైయస్సార్ నగర్ 38వ వార్డు ఇంచార్జ్ దే రెడ్డి శివనాగిరెడ్డి అని పేర్కొన్నారు అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద హాస్పిటల్ బిల్లులు సంబంధించి విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఫరుక్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సహకారంతో ఒక్క లక్ష ఎనభైరెండువేళరుపయలుచెక్కును 38 వార్డ్ వైయస్సార్ నగర్ కు ఈశ్వర్ నాయక్ ఇంటి దగ్గరకు వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబు.నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు. మైనార్టీ సంక్షేమ శాఖమంత్రివర్యులు ఎన్ఎండి ఫారుక్ నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు అలాగే 38 వార్డులో ఏ సమస్య వచ్చినా ప్రజల మనిషిగా ముందుండే నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది ముమ్మాటికీ 38 వార్డ్ ఇంచార్జ్ శివనాగిరెడ్డి అని తెలిపారు అనంతరం వారికి ధన్యవాదాలు తెలిపారు.

## గండి అంజన్న భక్తులకు మూలమూర్తి
# దర్శన భాగ్యం ఎప్పుడో..!

**గండిక్షేత్రంలో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా శ్రీరామ చంద్రుడే**

**చిత్రీకరించిన ఆంజనేయ స్వామి మూలవిరాట్**

**వేంపల్లె జూన్ 17సూర్య న్యూస్ :** రాష్ట్రం లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రం లోని ఆంజనేయ స్వామి మూల విరాట్ దర్శన భాగ్యం ఎప్పుడు కలుగుతుందో నని ఆంజనేయ స్వామి భక్తులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.



సీతాన్వేషణ లో భాగంగా రావణ సంహారం అనంతరం వాయుదేవుని కోరిక మేరకు గండిక్షేత్రంలో సీతా రాములు విడిది చేశారు. రావణ సంహార యుద్ధ సమయంలో ఆంజనేయ స్వామి రామునికి చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుంటూ స్వయంగా శ్రీరామచంద్రుడే ఆంజనేయ స్వామి ని తన బాణం తో ఇక్కడ చిత్రీకరించారు. ఇక్కడ శ్రీరాముడు ఆంజనేయ స్వామి ని చిత్రీకరించిన చిత్రం ప్రపంచంలో ఎక్కడా లేదు. శుభ గడియలు దాటి పోవడంతో ఆంజనేయ స్వామి ఎడమ చేతి చిటికిన వేలు అసంపూర్తిగా ఉండిపోయింది. తదననంతరం శిల్పులు పూర్తి చేయడానికి ప్రయత్నించగా చిటికెన వేలు నుంచి రక్తం స్రవించడంతో, ఇక్కడ ఆంజనేయ స్వామి సజీవంగా ఉన్నారని తెలియడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు గండిక్షేత్రం లోని ఆంజనేయ స్వామి భక్తుల కొంగు బంగారం లా విరాజిల్లుతున్నాడు. గండిక్షేత్రం లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలన్న లక్షంతో గత వైకాపా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 28 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి గండి ఆలయ మూలవిరాట్ తలుపులు మూసి వేసి అభివృద్ధి పనులు చేపట్టారు. అనంతరం భక్తులకు అందుబాటులోకి చెక్క తో తయారు చేసిన ఆంజనేయ స్వామి ప్రతిమను నెలకొల్పారు. కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి కొంత మేర పనులు పెండింగ్ లో ఉండిపోయాయి. ఆ పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా ఆగస్టు లో గండిక్షేత్రం లో నిర్వహించే శ్రావణ మాస ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ , కర్ణాటక , చెన్నై, తదితర రాష్ట్రాల నుంచి దాదాపు 10 లక్షల మంది భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటారు. ఇప్పటికి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా ఆంజనేయ స్వామి మూలమూర్తి దర్శన భాగ్యం భక్తులకు కలగడం లేదు. ఆగస్టు లో జరిగే శ్రావణమాస ఉత్సవాలకు అయిన ఆంజనేయ స్వామి మూలమూర్తి దర్శన భాగ్యం కలిగేనా అని భక్తులు ఆశతో ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వ పెద్దలు ,అధికారులు చొరవ తీసుకుని మిగిలిన పనులు పూర్తి చేసి శ్రావణ మాసంలో ఆంజనేయ స్వామి మూలమూర్తి దర్శన భాగ్యం కల్పించాలని ఆంజనేయ స్వామి భక్తులు కోరుతున్నారు.

## పంచాయతీ ఈవో అశ్వత్థమ నాయుడు ని సన్మానించిన
# జనసేన పార్టీ నాయకులు

**పామిడి జూన్ 17 సూర్య న్యూస్ :** పట్టణంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించినటువంటి పంచాయతీ ఈవో అశ్వత్తమ నాయుడుని పంచాయతీ కార్యాలయము నందు మంగళవారం



జనసేన పార్టీ నాయకులు సన్మానించారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో చాలా సమస్యలు ఉన్నాయి మీరుపరిష్కరించే దిశగా తో డ్ప డా ల న్నా ర ం అంతేగాక పంచాయతీ కార్యాలయంలో పనిచేసే క ొ ం త ె వ ం ం ది అవినీతిపరులను పక్కన పెట్టి పని చేసే వారిని ప్రోత్సహించి అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం పంచాయతీ ఈవో అశ్వత్థమ నాయుడు మాట్లాడుతూ నా సమస్యను వెంటనే పరిష్కరించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శిక్షావలి సంయుక్త కార్యదర్శులూ లాలు, జమీర్, పార్టీ నాయకులు వడ్డే రాము, కత్రి మల సుబ్బు,లాయర్ సతీష్, రోషన్ ,కాజా,అబ్దుల్, ఆటో సిద్ధ ,సి ధన, రవి, అంబా విలాస్ సాయి,సిద్దయ్య, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు భయపడం – మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు

**కొడవలూరు జూన్ 17సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో గల వి సి ఆర్ అతిథి గృహం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ, మొన్న జూన్ 4 వ తారీకున వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్నుపోటు కార్యక్రమానికి ప్రజలు కదం తొక్కి, తొండోపతండాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత వైసిపి పాలనలో 9 హామీలతో అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 36 సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా ప్రజలలోకి నేరుగా తీసుకెళ్లారని, నేడు వైసిపి సర్పంచులను బెదిరించి, చెక్ పవర్ రద్దు చేస్తామని బూటకపు మాటలతో నేడు ఎంతోమంది సర్పంచులను టిడిపి లోకి ఆహ్వానం పలికిందని, అదేవిధంగా ప్రజల సంక్షేమమే వైయస్సార్సిపి లక్ష్యంగా భావించి పనిచేస్తున్న మాజీ మంత్రి ప్రసన్నకుమార్ రెడ్డి పైన అనైతిక వ్యాఖ్యలు చేయడం టిడిపి సభ్యులకు తగదని, కార్మికులకు సకాలంలో జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు



ఇటువంటి విషయాలపై ప్రస్తుత ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చర్య తీసుకోవాలని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో విఫలం అయిందని, ఈరోజు తల్లికి వందనం పడిందంటే అది వైఎస్ఆర్సిపి పుణ్యమని, కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఒక లక్ష 47 వేల కోట్లు అప్పు తెచ్చిందని, కానీ అభివృద్ధి శూన్యం అని, ఎక్కడి నుంచో పెయిడ్ ఆర్టిస్టులను తీసుకువచ్చి వారి ద్వారా కోవూరు నియోజకవర్గంలో వైసిపి వర్గాలను దూషింప చేయటం సబబు కాదని, %జూ%4 పేరుతో స్త్రీ నిధి, నిరుద్యోగ భృతి లాంటి పథకాలను %జూ%4 లో కలపటం వల్ల స్త్రీలకు, నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో బెల్ట్ షాపుల లో మద్యం, బంగాకు విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని వీటికి సంబంధించి మూడు రోజుల్లో వివరణ ఇస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొచ్చు సుప్రియ, కోవూరు నియోజకవర్గం 5 మండలాల వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు, కాటంరెడ్డి నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి చెర్లో సతీష్ రెడ్డి, చిమట శేషగిరి బాబు, అత్తిపల్లి అనూప్ రెడ్డి, గొల్లపల్లి విజయ్ కుమార్, ఎంపీపీ గాలి జ్యోతి, కవర్ గిరి శ్రీలత, షాహుల్, బట్టేపాటి నరేందర్ రెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, కొండ శ్రీనివాసులు రెడ్డి, మాణిక్యరావు, సాయి, కోవూరు నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపల్లి ఉదయభాస్కర్, తాటిపర్తి భాస్కర్, వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.